రసికలాల అండ్ కో
శాంతిముఖం మంత్రం
లంకరు మలయ
సువాసనల
వక్కపొడి. అనుచిరిదేరును

ఆంధ్రపత్రిక

317061

ప్రశస్తమైన
ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయమైన 200 రకముల ఆయుర్వేదౌషధములు, పేటెంటు మందులు ఎల్లప్పుడూ సిద్ధముగ నుండును.
కేట్లాగు, సలహాలు ఉచితము. ఏజంట్లు కావలెను.
డా॥ లక్ష్మీపతుల మధ్యమధ్యాత్మ. A.V.A.C
రామకృష్ణా ఆయుర్వేద ఫార్మసీ.
గాంధినగరం బెజవాడ

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 32 TUESDAY 4th MAY 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

కాంగ్రెస్ సంస్థలకు తాత్కాలిక ఎన్నికలు

కార్యవర్గతీర్మానం; సాదికాలీ వివరణ

న్యూఢిల్లీ, మే 2: కాంగ్రెస్ వర్కింగుకమిటీవారు యిటీవల ఆమోదించియుండిన తీర్మానములను ఏ. ఐ. సి. సి. కార్యాలయ, కార్యదర్శి సాదికాలీగారు ఈ క్రింది వివరణతో విడుదల చేయుచున్నారు:

"ఏ. ఐ. సి. సి. మున్నగు సంఘముల తాత్కాలిక ఎన్నికలకు ఒక కాల నిర్ణయ పట్టికను తయారు చేయవలసినదిగా ఏ. ఐ. సి. సి. వారు గత సభలో వర్కింగ్ కమిటీ వారిని కోరియుండిరి. వర్కింగ్ కమిటీ వారు మే 1 తేదీన ఢిల్లీలో సమావేశమై కాంగ్రెస్ రాష్ట్రములలోను, సంస్థానములలోను ఈ తాత్కాలిక ఎన్నికలకు సంబంధించిన విషయములన్నిటిని విచారించి ఈ క్రింది నిర్ణయములు గావించిరి. రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘములు, ఇతర సంఘములు ఈ నిర్ణయములను గుర్తించి, వానిని అమలు చేయుటకు అవసరమైన చర్యలు గైకొనవలెనని కోరుచున్నాను.

వర్కింగుకమిటీ తీర్మానములు

(1) తాము దీనితో పనిచేయుసభ్యులని తెలియజేసినయెడల, ప్రస్తుతము జిల్లా కాంగ్రెస్ సంఘము లందును, వానికి లోబడిన కాంగ్రెస్ సంఘములందును ప్రతినిధులుగాను, సభ్యులుగాను ఉన్నవారి వందర్నిని చురుకుగా పనిచేయు సభ్యులుగా అంగీకరింపవలెను.

(2) ఈ విధముగా నేర్పరుపబడు రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘములు 1948 సం॥ జూన్ 13 తేదీన సమావేశము కావలెను.

(3) ఈ రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘములు ఆ నాటి కార్యమును నిర్వర్తింపగడంగవలెను. అనగా, క్రొత్త కార్యవర్గమును, ఏ. ఐ. సి. సి. సభ్యులను, సభ్యుల అర్హతలను పరిశీలించు సంఘమును (క్రెడెంషల్ కమిటీ) విచారణ సంఘములు మున్నగువాని నెన్నుకొనవలెను.

(4) తాము చురుకుగా పనిచేయు సభ్యులని గానింపబడిన ప్రకటనలకు ఎవ్వరైన ఆక్షేపించియున్నయెడల తాత్కాలిక ఎన్నికలైన తర్వాత ఆ ఆక్షేపణలను క్రెడెన్షల్ కమిటీ విచారించి, నిర్ణయము గావింపవలెను.

(5) ఏ. ఐ. సి. సి. ఎన్నికలకు గాను రాష్ట్రీయ కాంగ్రెసు సంఘసభలు జరుగుటకు అధికారము ఒక వారము పూర్వము జిల్లా కాంగ్రెస్ సంఘములవారు సర్వసభ్యసమావేశము జరిపి డిస్ట్రిబ్యూటివ్ ఓటు ద్వారా రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘములలో ఏర్పడు ఖాళీలను భర్తీ చేయవలెను. ఇందువిషయమై రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘములు అవసరమైన చర్యలు గైకొనవలెను.

(6) చురుకుగా పనిచేయు సభ్యులు. కాంగ్రెస్ మహాసభ వారి ఈ క్రింది లక్ష్యమును నేను అంగీకరించుచున్నాను.

భారత ప్రజల యోగక్షేమము అభివృద్ధి భారతజాతీయ కాంగ్రెస్ మహాసభ లక్ష్యము. మరియు సమానహక్కులు మీదను, సమానరాజకీయ ఆర్థిక, సాంఘిక హక్కుల మీదను ఆధారపడు అహింసాత్మకమగు కామన్వెల్తులో భారతదేశములో శాంతియుతమును స్వయమను అను అన్ని పద్ధతులద్వారా స్థాపించుట కాంగ్రెస్ ఆశయము. మరియు ప్రపంచములో శాంతి, సౌహార్దభావము యేర్పడుట కాంగ్రెస్ ఆశయము."

చేనులతో సేసిన ఖడ్గమును నేను సర్వదా ధరించువాడను. మధ్యమను నేలించువాడను కాను. అస్పృశ్యతను నేను అంగీకరించను. ఆచరణలో పెట్టును, మత సభ్యులలో నాకు నమ్మకములేదు. ఇతర మతములవారి యెడల నాకు గౌరవభావము కలదు. భారతదేశములో అందరికి, జాతి మత, స్త్రీపురుష విచక్షణ లేకుండా సమాన

(2-వ పేజీ చూడుడు)

సావర్కార్ కేసులో సహాయం

మహారాష్ట్ర హిందూమహాసభ తీర్మానం

పూనా, మే 2: హిందూమహాసభకు పూర్వాధ్యక్షుడైన బి. డి. సావర్కార్ కూ, ఇంకా ఐక్యమహారాష్ట్రమునకు చెందిన ఇతర మహాసభా సభ్యులకూ వారి వారి తరపున న్యాయస్థానములలో వాదించుటకై తగిన ఏర్పాట్లు చేయుటకు, సహాయనిధిని ప్రోగుచేయుటకు మహారాష్ట్ర హిందూమహాసభవారు నేడు పూనాలో సమావేశమైనప్పుడు ఒక కమిటీని నియమించిరి. ఈ కమిటీకి అ. భా. హిం. మహాసభ అధ్యక్షుడు భోపట్కార్ అధ్యక్షుడుగానూ, జమ్నాదాస్ మెహతా సహాయకుడుగను ఉందురు.

జమ్నాదాస్ మెహతా నాయకత్వమున మరొకకమిటీ భారతరాజ్యాంగమును పరిశీలించి జూన్ 15 లోగా సవరణ లేమైన నున్నచో ప్రతిపాదించును.

గాంధీజీ హత్యానంతరం మహారాష్ట్రంలోని హిందూమహాసభవారిమీద, బ్రాహ్మణులమీద జరిగిన దౌర్జన్య చర్యలను విచారించి బాధితులకు నష్టపరిహారం నియతమైనదని వారు బొంబాయిప్రభుత్వమునకోరిరి. గాంధీజీ హత్యను నిరసించుచు నొక తీర్మానము, బి. యస్. మూంజీ, భోయ్‌పరమానంద్ మరణములకు సంతాప తీర్మానములనుగూడ వారాలాడించిరి.

ఢిల్లీలో ఉభయ అధివేశ చర్చలు

3-వ తేదీనుండి ప్రారంభం

న్యూఢిల్లీ, మే 2: తూర్పు బెంగాల్ రక్షణార్థుల విషయంపైనా, మరికొన్ని యితర సమస్యలపైనా ఉభయ అధివేశ ప్రతినిధివర్గాలకు కలకత్తాలో జరిగిన ఒప్పందపరతులను అమలుపరిచేనిమిత్తం కేంద్రప్రభుత్వం, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం కొన్ని చర్యలను తీసికొన బోవుచున్నవి. రక్షణార్థులమంత్రి కె. సి. నియోగి, పశ్చిమబెంగాల్ ప్రధాని బి. సి. రాయ్‌తోనూ ఆయన మంత్రివర్గం వారితోనూ ఈమధ్యనే చర్చలు జరిపినారని తెలియుచున్నది.

పాకిస్తాన్ ఆర్థికశాఖామంత్రి గులామ్ మహమ్మద్, పాకిస్తాన్ కేంద్రప్రభుత్వోద్యోగులు కొందరు, పశ్చిమబెంగాల్ ఉద్యోగులుకొందరు కలిసి నేడు ఢిల్లీలోచర్చిరి. కేటగిరీ-డి చర్చలు ప్రారంభమగును. పైర్లింపనిల్వల పంపకముపై భారతపాకిస్తాన్ ఆర్థికమంత్రులు ప్రాథమికచర్చలు జరిపెదరు.

"ఆరబ్ దేశములన్నీ దండెత్తినా యూదులు ప్రతిఘటించగలరు"

పాలస్తీనాలో యుద్ధం ఏళ్లతరబడి సాగవచ్చును; సైనికనిపుణుల అభిప్రాయము

లండన్, మే 2: ఐక్యరాజ్యసమితి పాలస్తీనా సమస్యను పరిష్కరింప లేకపోయినచో, యూదులకు అరబ్బులకు మధ్య ఏళ్లతరబడిగా యుద్ధము సాగవచ్చునని ఇక్కడి మిలిటరీ నిపుణులు అభిప్రాయపడుచున్నారు. అరబ్ దేశముల కన్నిటికీ కలిసి లక్ష 20 వేల సైన్యము ఉండగా హగానాకు రమారమి లక్షసైన్యము కలదు.

ఇకపోతే, అరబ్ దేశములకు 200 విమానములు మాత్రమే ఉన్నవి. హగానాకు సురక్షితులైన 200 మంది నైపుణ్యగలవారు ఉన్నారు; వారు ఇటీవల కొన్ని విమానములనుకూడా చేకూర్చుకున్నారని తెలియచున్నది.

పాలస్తీనా నైసర్గిక పరిస్థితినిబట్టి, విజయము అటో ఇటో త్వరగా తేలిపోయే పెద్ద పెద్ద యుద్ధములు ఏవీ జరుగుటకు అవకాశము లేదనీ, ఉభయపక్షములకు ఏళ్ళతరబడిగా గొరిల్లా యుద్ధము సాగక తప్పదనీ, మిలిటరీ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రధాన కేంద్రపట్టణములను చేతియందుంచుకొన్నచో, బి చేశములు నుండి సైనిక సామగ్రిని అదనపు సైనికబలగములను సులభముగా తెప్పించుకొనుటకు కీలుగనను ఉద్దేశ్యముతో యూదులు ఇప్పుడు హైఫా, జాఫా ఏరియా కేంద్రపట్టణములను ఆక్రమించుకొనుట ప్రయత్నించుచున్నారు. పాలస్తీనాలో ప్రధాన రాజమార్గములను వశపరచుకొనుటకు కూడా యూదులు ప్రయత్నము చేసుకున్నారు.

యూదులపర్వతలపై బ్రిటిష్ సైనికాధికారుల ప్రకటన

లెగుసెలెమ్, మే 2: పాలస్తీనాలోని బ్రిటిష్ సైనికాధికారులు నేడీ ప్రకటన చేసిరి.

"మధ్య ప్రాచ్యములోని అన్ని సంగములలోనూ పాలస్తీనాయే ఇప్పుడు అత్యధిక ప్రాముఖ్యతను వహించినది. యూదుల దౌర్జన్యకాండ ఇక్కడ జరగకేలేదా సాగించు చున్న అకారణ దురాక్రమణ చర్యలవలన పాలస్తీనా పరిస్థితి అనుక్షణమూ క్షీణించుచున్నది." ప్రస్తుతము పాలస్తీనాలో ఉన్న బ్రిటిష్ సైనికుల సంఖ్య 20 వేలు ఉండవచ్చునని అంచనా వేయబడినది. బ్రిటిష్ సైనికాధికారుల ప్రకటనపై యూదు ఏజెన్సీ ప్రతినిధి జోడు వ్యాఖ్యానించుచూ, అరబ్బులపై పైచెయ్యి అయినంతవరకూ బ్రిటిషువారికి పరిస్థితి క్షీణించినట్లు కనుపించలేదనీ, యూదులకు విజయములు లభించుట బ్రిటిషువారికి దుర్భరమై పోవుచున్నదనీ, చెప్పెను.

అరబ్బీసివారులో యుద్ధవిరమణ సంధి

లెగుసెలెమ్, మే 2: పాలస్తీనా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెనీరున్నే మధ్యవర్తిత్వములవలన లెగుసేలెమ్ ఉత్తర ప్రాంతంలో ఉన్న కొటాసుపై అరబ్ సైనికులలో అరబ్బులకూ యూదులకు మధ్య యుద్ధవిరమణ సంధి కుదిరింది.

జాఫా రు అదనపు బ్రిటిష్‌బలాల రాక

లెగుసెలేమ్, మే 3: లెగుసెలేమ్‌లో యూదులకు అరబ్బులకు యుద్ధవిరమణ సంధి కుదుర్చుటకు పాలస్తీనా ప్రభుత్వము ప్రయత్నించుచున్నది. పాలస్తీనాలో అదనపు సైనికసహాయము అవసరమై, ప్రత్యేక

(2-వ పేజీ చూడుడు)

విశ్వవిద్యాలయాలలో ఇంగ్లీషుస్థానే ప్రాంతీయ భాషా వ్యాప్తికి ఐదేళ్ల వ్యవధి

అంతవరకు ఆంగ్లభాషనే అనుసరించవలెనని ప్రత్యేకసంఘ తీర్మానం

పారిభాషిక పదకోశరచనకు ధనసహాయం: కమిటీనియామకం

న్యూఢిల్లీ, మే 2: "కళాశాలలలోనుంచి ఇంగ్లీషును ఎత్తివేయుటకు ముందుగా, ప్రాంతీయ లేదా రాష్ట్రీయ ప్రభుత్వ భాషద్వారా విద్యాబోధన జరుపుటకు వలయు ఏర్పాట్లు అన్ని పూర్తి చేసుకొనవలసి యున్నది. ఈ సన్నాహములను ముగించుకొనిరానున్న పరిణామమునకు సమాయత్తమగుటకు వీలుగా విశ్వవిద్యాలయములకు 5 ఏళ్ల వ్యవధాన మివ్వవలెనని, ఈ వ్యవధి కాలములోమాత్రము విద్యాబోధన పరీక్షలు యథాప్రకారము ఇంగ్లీషు ద్వారానే జరుగవలెనని కమిటీవారు నిర్ణయించుచున్నారు", అని కళాశాలలలో ఏ భాషద్వారా విద్య గరపవలెను విషయమును నిర్ణయించుటకు భారతప్రభుత్వము నియమించినకమిటీ నేటి సమావేశములో తీర్మానము కావించెను:

"సెకండరీ విద్యావిధానంలోనూ కళాశాలలలోనూ ఫెడరల్ ప్రభుత్వ భాషకు, అనగా జాతీయభాషకు ఇవ్వవలసిన స్థానమేమిటి? అన్న విషయంమీద కమిటీవారు చేసిన నిర్ణయమిది:-రాజ్యాంగ పరిషత్తు ఏ భాషను ఫెడరల్ ప్రభుత్వ భాషగా నిర్ణయించునో ఆ భాషయందు, సెకండరీ తరగతులలోనూ; అంతకుపై తరగతులలోను చదువుకున్న విద్యార్థులందరూ విధిగా పరీక్ష ఇవ్వవలయును. కాని మైనారిటీ విద్యార్థులు పైతరగతికి పోవుటకు ఈ పరీక్షలో కృతార్థులు కావలసియవసరము లేదు; వారి స్థలమ్మస్తును ఈ పరీక్షలు ఏ విధముగాను బాధించవు.

ఇకపోతే, ప్రతి విశ్వవిద్యాలయము కళాశాలలలోని విద్యార్థులకు ఫెడరల్ భాషను అభినవ మిడిలుగా (ఆప్షనల్‌గా) తీసుకొని పఠించుటకు అవకాశము ఇవ్వవలెనని కూడా కమిటీవారు అభిప్రాయపడుచున్నారు.

ఫెడరల్ ప్రభుత్వభాషను ఏలికలు గ్రాయవలేమ అన్నదానిమీద రాజ్యాంగ పరిషత్తు ఏ నిర్ణయముచేసిన ఆ నిర్ణయము వలే విశ్వవిద్యాలయములు కట్టుబడి ఉండవలెనని కమిటీవారు అభిప్రాయపడుచున్నది.

కాని కమిటీలో కొద్దిమంది, రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించే లిపులేదా లిపులతోబాటు అదనముగా రోమన్ లిపినికూడా స్వీకరించవలెనని వాదించిరి.

ప్రాంతీయభాషల విషయంలో, ఆయా ప్రాంతీయ లిపులకు తోడుగా ఫెడరల్ లిపినికూడా వాడవచ్చునని కమిటీలో అధికసంఖ్యాకులు అభిప్రాయపడగా, మిగతావారు రోమన్ లిపిని మాత్రమే ప్రాంతీయ భాషలన్నిటికీ అదనపు లిపిగా నిర్ణయించవలెనని వాదించిరి. ఇంగ్లీషును ఎత్తివేసి ప్రాంతీయభాషలను ప్రవేశపెట్టుట కొన్ని అంచెలమీద క్రమముగా జరుగవలెనని, కాని పరిణామకాలములో కూడా ఇంగ్లీషుభాష విధిగా పఠనీయమై ఉండవలెనని కమిటీవారు నిర్ణయించిరి.

భాషావిషయమై కమిటీవారు కాంక్షించిన నిర్ణయములను మనస్ఫూర్తిగా గుర్తించి రాష్ట్రప్రభుత్వములే ఆయా ప్రదేశాన శాస్త్రీయములన్నిటిలోను స్వయముగా పాఠ్యపుస్తకములను తయారు చేయించవలెనని, మిగతా పాఠ్యపుస్తకముల విషయములో కేంద్రప్రభుత్వముకూడా వలయు సహాయము చేయవచ్చునని, కమిటీవారు తీర్మానించిరి. దేశములోని విభిన్న భాషా ప్రాంతములవారికి ఉపయోగపడునట్లు ఒక సర్వసామాన్యమైన పారిభాషిక పదకోశమును తయారుచేయుటకై భాషా తత్వవేత్తలతోను శాస్త్రజ్ఞులతోనూకూడి ఒక బోర్డును నియమించవలెననీ, పైనంతరకూ అంతర్జాతీయముగా వ్యవహారము లో

(2-వ పేజీ చూడుడు)

కళాశాలలలో ప్రాంతీయ భాష

మరాసురాష్ట్రప్రభుత్వ నిర్ణయము

చెన్నపట్నం, మే 3: విభిన్న కళాశాలలలోను ప్రాంతీయభాషలలోనే విద్యాబోధ చేయుపద్ధతిని మదరాసు ప్రభుత్వము అనుసరించవలసినదని ఆంధ్రకాంగ్రెస్‌వారి వద్ద తెలియుచున్నది. ప్రస్తుతం సేలం, కొయంబత్తూరు కళాశాలలు ప్రాంతీయభాషలలో విద్యను బోధించుచున్నవి. కొయంబత్తూరు కళాశాలయందు బి. ఏ. తరగతులకుకూడా వచ్చే జులైనుండి ప్రాంతీయభాషలలోనే అన్ని విషయములను నేర్పెదరు.

"ఇండియా బ్రిటిషు కామన్వెల్తులో వుండుటే క్షేమము"

డా॥ జయకర్, జగదీశ్ ప్రసాదుల ప్రకటన

బొంబాయి, మే 2: డా॥ ఎమ్. ఆర్. జయకర్, కన్వీనర్ ఖర్ జగదీశ్ ప్రసాద్‌గారలు నేడు సమష్టిగా ప్రకటన జారీచేయుచు భారతదేశము బ్రిటిషు కామన్‌వెల్తులో నుండుటే క్షేమమని, విడిపోవుట అనర్థదాయకమని చెప్పుచున్నారు.

"నూతన రాజ్యాంగ విధానము అమలులోనికి రాగానే భారతి యూనియను బ్రిటిషు కామన్‌వెల్తులో నుండవలెనాలేక కామన్వెల్తునుండి విడిపోవలెనా అను ప్రశ్నకు తమవైన విషయమును రాజ్యాంగ పరిషత్తు ప్రత్యేకంగా నిర్ణయించును. యూనియనుకు ఏది క్షేమమో సాధ్యమగునో విచారించి నిర్ణయముగా విడుచుటవలన మనుట స్పష్టమగుకాని వేరులేరాజ్యాంగ పరిషత్తు సభ్యులు తాంతముగా విచారించి వారికి వలెనే ముండుకనని నిశ్చయముగా చెప్పలేము. కాబట్టి మన సమస్యపై ప్రజాభిప్రాయం స్థిరభారతీయులకు కోపకారణమైనది. విశేషించి ఆఫ్రికా యూనియనులోను, ఆఫ్రికాఖండపు కొన్ని బ్రిటిషు కాలనీలలోను భారతీయుల యెడల జాతి వివక్షత జూపు కారణములు గలిగిన జరిగినవి. ఈ కారణముల చేత మనకు స్వాతంత్ర్యము చేకూరిన తరువాత మనం స్వాధీనమైన మన హక్కులను కాపాడు పాలు చేయుచున్న బ్రిటిషు కామన్‌వెల్తులో మనకట్టి సంబంధమువుండరాదని కొందరు వాదించుచున్నారు. కష్టమగు సమస్యను ఈ దృష్టిలోనుంచుకొని విచారించుటను మనము అర్థము చేసికొనగలము. మనస్పర్థకి అవకాశము

(2-వ పేజీ చూడుడు)

"వెనుకబడిన ప్రాంతములకు రాజ్యాంగంలో రక్షణలు ఉండాలి"

కొస్తాజిల్లాలతో తమకు సమాన ప్రాతినిధ్యం కావాలని రాయలసీమ సభ్యుల ప్రకటన

చెన్నపట్నం, మే 3: నేడు ఉదయము ప్రశ్నాకాలానంతరము లెజిస్లేటివ్ కౌన్సిలులోరాజ్యాంగముసాయిదాపైచర్చ తిరిగి ప్రారంభ మయినది. శ్రీ యన్. రంగారెడ్డి అభివృద్ధి కావట్టి ప్రాంతములకు ప్రత్యేక రక్షణలు కావలెననియు, శాసనసభలలో అట్టి ప్రాంతములకు జనసంఖ్య ప్రాతిపదికపై గాకుండగ, ప్రాతినిధ్యము కావలెననియు ఒక సవరణను ప్రతిపాదించిరి. శ్రీ రంగారెడ్డి భాషా ప్రయుక్త రాష్ట్ర విధజన తమకు నచ్చలేదన్నారు. భారతదేశపు సమస్యలపై మనశక్తులన్నింటిని కేంద్రీకరింపవలసి యుండగా, చెన్న రాష్ట్రము వారు భాగములు పంచుకొనుటకై పాట్లు పడుచారు. కొండ ప్రాంతములవారి అభివృద్ధికై ప్రత్యేక సౌకర్యములను కలుగజేసినటులనే, జనకపడ్డ ప్రాంతముల వారికిని కలుగచేయవలెను. లక్ష కొక ప్రతినిధిని శాసనసభలకు ఎన్నుకొనవలెనని ముసాయిదాలో నున్నది. అటులైనచో తక్కువ జనాభాగల ప్రాంతములవారికి తక్కువ ప్రాతినిధ్యములభించును. ఆంధ్ర రాష్ట్రము వచ్చినచో కోస్తావారికి సభలో ఎక్కువ ప్రాతినిధ్యము లభించును. ఇది మా కిష్టము లేదు. రాయలసీమకు, కోస్తాకు సరిసమాన ప్రాతినిధ్య ముండవలెను. ప్రతి జిల్లానుంచి ఒక సంఖ్యలో ప్రతినిధులు ఎన్నిక కావలెను. పైగా మంత్రివర్గములో కూడ, రాయలసీమవారికి, కోస్తావారితో సమాన ప్రాతినిధ్య ముండవలెను. జనకపడ్డ ప్రాంతముల కవసరమగు అభివృద్ధి కార్యక్రమములను, ఇతర ప్రాంతముల కార్యక్రమములకంటె ముందుగా కొనసాగింపవలెను అని శ్రీ రంగారెడ్డి అనిరి.

శ్రీ భీమారావు పై సవరణను బలపరచుచూ, తాము మంకనూ ఆంధ్రరాష్ట్రము అవసరమనే వారలలో నొకరమనిరి. కొని శ్రీ బాగ్ ఒడంబడికను మంత్రివర్గము వారములు జరుపలేదు. శ్రీ బాగ్ ఒడంబడికను శ్రీ కొండ వెంకటప్పయ్యగారు ఆంధ్రమహాసభలో ప్రవేశపెట్టిరి. సభవారు దీని కామోదము చూపినను, ప్రభుత్వ కార్యక్రమములలో రాయలసీమ వారికి న్యాయము జరుగుటలేదని భీమారావుగారనిరి.

శ్రీ ఆత్మకూరి గోవిందా చారి ప్రసంగించుచూ, రంగారెడ్డిగారి సవరణను ఆంధ్ర కాంగ్రెస్‌కమిటీ ముందుననో లేక కాంగ్రెస్ హైకమాండ్ ముందుననో ప్రతిపాదించి యుండిన బాగుండెడిదనిరి. వ్యక్తిద్వేషములను పురస్కరించుకొని, రాష్ట్రసిద్ధికి అడ్డుపడుట భాగ్యముకాదు. రాష్ట్రము, జనకపడ్డ ప్రాంతముల అభివృద్ధికి మాత్రమేనని గోవిందాచారిగారనిరి.

తర్వాత శ్రీ గోవిందా చారి, తాము ప్రవేశపెట్టిన సవరణపై మాట్లాడుచూ, కులవిభేదాలను ప్రభుత్వమువారు నిర్మూలించవలెననిరి. ప్రస్తుతము దీనిని పూర్తిగా నిర్మూలింప వీలు లేనిచో, త్వరలో నిర్మూలించుటకు అవసరమైన సౌకర్యములనైనను రాజ్యాంగములో కల్పింపవలెను. ఇది మత ప్రభుత్వము కాదని మనము చెప్పకోనుచున్నపుడు, కులమునుకూడా గుర్తింపరాదు. అల్ప సంఖ్యాకుల రక్షణవిషయము లోకూడ, పాకిస్తాన్ రాజ్యాంగమును చూచిన తరువాతి, మన విధానమును నిర్ణయించుకొనవచ్చును. రాజ్యాంగపు ప్రధాన సూత్రములలోనే మధ్యనిషేధము, ఊరిశిక్ష రద్దుచేయబడవలెను. గవర్నర్‌లను ఎన్నుకొను విధానము పనికిరాదు. అస్పృశ్యతను పీడిని నియమింపవలెను. ఎన్నిక యనునప్పటికి పార్టీకక్షులు సిద్ధమగును. గవర్నర్ కూడ ఇట్టి గతికి లోనుగా కూడదు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణవిషయమై ఆంగ్లులు తమిళులు పోట్లాడుకొన సక్కదలేదు. రక్తసాతముచేసెదమని అన సక్కదలేదు.

శ్రీ నారాయణస్వామి నాయుడు: అహింస! అహింస!

అస్పృశ్యతను: రాష్ట్రములని నిర్మాణమై ముసాయిదాలో ఒక ఏర్పాటు చేయబడినది. కాబట్టి ఆంధ్ర రాష్ట్ర విషయమై మీరు ప్రసంగింపనవసరములేదు.

శ్రీమతి మోనా మోన్స్‌మన్ ప్రసంగించుచూ, భారతదేశములో పౌరసత్వము సంపాదించుకొన దలచుకొనినవారు, అధమము 5 ఏండ్లయినను ఈ దేశములో నివసించవలెననికి. కాని ముసాయిదాలో ఒక నెల చాలునని యున్నది. దీనివలన చాలా చిక్కు లేర్పడును అనిరి.

శ్రీ భీమారావు ప్రసంగించుచూ, హైకోర్టు జడ్జీలను నియమించుటకై యూనియన్ అధ్యక్షుడు న్యాయ వృత్తిలో పేరొందినవారి సలహాలపై ప్రవర్తించవలెనేగాని, మంత్రుల సలహాలను తీసుకొనరాదనియు, జడ్జీల నియామకములు, రాజకీయములు రారాదనియు ననిరి. అబ్దుల్ లతీఫ్ ఘనుకీగారు ఎరరిసిగాని విచారణ లేకుండా 15 రోజుల కంటే ఎక్కువ రోజులు ఖయిదులో నుంచ కూడదని రాజ్యాంగ ముసాయిదాకు సవరణ ప్రతిపాదించిరి. ఏ వ్యక్తిమీదనైనా నిజమైన నేరం ఈడిపెట్టయితే అట్టి వ్యక్తుల నేరములను బుజువుచేసి వారికి శిక్షలు విధించుటం న్యాయమే. అయితే ఎలాంటి విచారణలేక ఊరక ఎవరినేగాని నిర్బంధించుట పౌరహక్కులకు భంగకలుగజేయుటకు యగును. కావున యీ సవరణ ముసాయిదా చేయవలెనని కోరిరి.

జాతీయ భాష స్వీకారములో హిందీ అనేదానిబదులు హిందుస్థానీ అని మార్చ ఉండవలెనని యు దాని విషయమై

(2-వ పేజీ చూడుడు)

గంటల పంచాంగం

సర్వధారి సం॥ చైత్ర బ॥ ఏకాదశి
1948 సం॥ మే 4 మంగళవారం
మం॥ ఏకాదశి 24-0 పూర్తి 24-0 వర్జ్యం
ప 10-34 ల 12-21 కు.
బ॥ ఏకాదశి మే 5 బుధవారం
బు॥ ఏకాదశి ఉ 5-54 పూర్తి ఉ 5-57
వర్జ్యం ప 4-21 ల 6-5 కు.

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ చైత్ర బ॥ ఏకాదశి
మంగళవారం

విద్యాబోధనకు అనుకూలమైన భాష

ఆర్థిక, రాజకీయ వ్యవహారములందువలెనే, వైద్య, విద్య, సాంఘికాది విషయములందును రాష్ట్ర ప్రభుత్వములకు, కేంద్రప్రభుత్వమునకు నిర్దుష్టమైన కార్యక్రమము గాని, స్పష్టమైన పథకముగాని ఉన్నటుల కన్పింపదు. కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖామంత్రి జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ గారు నుడివినట్లు, ప్రతిసమస్య పైనను అనేక ఉపసంఘములు విచారణలు జరిపి సమగ్రనివేదికలు తయారు చేసియుంచెను. నేడు జరుగవలసినది విచారణ, విషయసేకరణ గాదు. లోగడ తయారై ఉన్నటువంటి పథకములు తక్షణము అమలు జరుగుటె.

వైద్యవిషయములకు సంబంధించి "భోరకమిటి" నివేదిక గలదు. ఆహారసమస్యపై 'వుడ్‌హెడ్ కమిటి' నివేదిక గలదు. పరిశ్రమల విషయమున 'నియోగి కమిటి' నివేదిక గలదు. ఇటేవిధముగ విద్యావిషయమున 'సార్జెంట్ కమిటి' నివేదికగలదు. ఈ నివేదికలన్నియు ప్రస్తుతము ఒకస్థితియందున్నవి. అన్నింటిని ప్రభుత్వము అంగీకరించెను. కాని ఇప్పటివరకు ఆ నివేదికాంశముల నాచరణకు తెచ్చుట కెట్టిప్రయత్నము జరిగి యుండలేదు. రాష్ట్రప్రభుత్వములు, కేంద్రప్రభుత్వము తిరిగి విచారణసంఘముల నియమించుట మాత్రము జరుగుచున్నది. అట్టి కమిటీల నియామకమునకు ప్రతిపాదనల సభలు జరుగుచున్నవి.

భారతదేశము స్వాతంత్ర్యమును బొందుటతో పరిస్థితులందు ఏర్పడిన మార్పులు కారణముగ నాటికి, నేటికి సమస్యలు ఒక్కటిగనే యున్నను పరిష్కారమార్గములను మాత్రము పునఃపరిశీలించి అవసరములబట్టి సవరింపవలసి వచ్చెను. విద్యాబోధన ఏ భాషయందు జరుగవలెను విషయమును విచారించుటకు అధినివేశ విద్యాశాఖామంత్రి మౌలానా ఆజాద్‌గారి లేఖ్యరచిన విద్యావేత్తల సంఘ మీ కార్యక్రమమునే నిర్ణయింప వలసియున్నది. గత జనవరి మాసమున అఖిల భారత విద్యావిషయిక మహాసభ చేసిన నిర్ణయముల నెప్పటివిధముగ ఆచరణయందుంచవలెనను విషయమును నిర్ణయించుటే ఈ సంఘవిధియని సంఘసమావేశమును ప్రారంభించుచు మౌలానా ఆజాద్‌గారు హెచ్చరించి యుండిరి. తరచుగనుముగనే ఈ సంఘమున కొన్ని నిర్ణయములను చేసెను. జేతాధికారము, జాతీయాభిమానము అవసర్వ కమేగాని, ప్రపంచ రాజకీయములందును, దేశవ్యవహారములందును వాటికి గల స్థానమును గుర్తించి ఆ ప్రకారము వ్యవహరింపకున్న అట్టి జాతీయత నలసకలుగవలసిన సత్ఫలితములు సంప్రాప్తింపక పోవుటే గాక, ప్రమాదములు కూడ ఘటిల్లును.

ఢిల్లీలో డాక్టర్ తారాచంద్ గారి యధ్యక్షతను సమావేశమైన విద్యావేత్తల సంఘ నిర్ణయము లీవిషయమును కొంతవరకు ధృవపరచుచున్నవి. అయిదు సంవత్సరములలో ప్రస్తుత విద్యాబోధన భాషగ నున్న ఆంగ్లభాషస్థానే ప్రభుత్వ భాషనుగాని ప్రాంతీయ భాషనుగాని ప్రతిష్ఠింపనలెనని వీరు నిర్ణయించిరి. జనవరిలో జరిగిన విద్యావిషయక మహాసభ ఇట్టి సూచన చేసియుండెను. ఆ నిర్ణయమును మార్చుటకు ఈ సంఘమునకు అధికారము లేదని మౌలానా ఆజాద్‌గారు స్పష్టము చేసినందునే కానచ్చును వీరా నిర్ణయమును ఆమోదించిరి.

విద్యాబోధ మాతృభాషలో జరగవలెనను ఆందోళన ప్రారంభమై అర్ధశతాబ్దమైనది. జాతీయోద్యమము ప్రబలుటతో ఈ ఆందోళన తీవ్రతరమైనది. ఇప్పటికి విశ్వకళాపరిషత్తు విద్యాసంస్థలందు తప్ప స్కూలుఫైనలు పరీక్షలవరకు విద్యాబోధన మాతృభాషలందె జరుగుచున్నది. ఒక్క చెన్నరాష్ట్ర ప్రభుత్వము మాత్రము మాతృభాషను తొలగించి ప్రాంతీయ భాషను ప్రవేశపెట్టెను. ఈ సంవత్సరము నుండి కళాశాలలందు కూడ ప్రాంతీయ భాష విద్యాబోధనభాషగ చేయ నిశ్చయించిరి. ఇందువలన విద్యాభ్యాసమునకు ఇప్పటికే అతి పరిమితముగ నున్న యవకాశములు మరింత పరిమితమగును. ఒక ప్రాంతమువారికి వేరొక ప్రాంతమున విద్యాభ్యాసానకాశములు పూర్తిగా తొలగిపోగలవు. బహుభాషా ప్రాంతములతో కూడిన భారతదేశమున మౌలానా ఆజాద్ హెచ్చరించినటుల 'ఈ భాష యందు విద్యాబోధనజరుగవలెన'ని నిర్ణయించుట కష్టము వాస్తవము నకు విద్యాబోధ మాతృభాషయందు గానుపుచు ఇతర భాషలలో ఏ భాషయందు జరిగినను ఒక్కటె. కనుకనే ఢిల్లీ విద్యావేత్తల సభవారు విద్యాబోధన ప్రభుత్వభాషయందు గాని ఆయాప్రాంతముల భాషయందుగాని జరుగవలెనని సూచించిరి. అధినివేశ విద్యామంత్రి ఆశయముగ కీ సూచన మియద్ధముగ నున్నది. విద్యాబోధన ఒకేజాతీయ భాషయందు జరిగిన వివిధప్రాంతముల ఐక్యమును ఏర్పరచుట కది గొప్పసాధనగ నుండగలదని మౌలానా ఆజాద్‌గారనిరి. ఆంగ్లభాషా బోధనమును నిర్బంధము చేయుటవలన వీరి ఆశయము కొంతవరకు సిద్ధింపవచ్చును. ప్రస్తుతమునకు ఇదే అంతర్రాష్ట్రభాషగ కూడ నుండవచ్చును.

వీటినన్నింటినిదృష్టియందుంచుకొని ఢిల్లీ నిర్ణయముల పరిశీలించిన అవి అసంతృప్తికరముగను, అసంపూర్ణముగ నున్నవని చెప్పకతప్పదు. ఆంగ్లమును తొలగించి వేరొక భాషను ప్రవేశపెట్టుటకు అయిదు సంవత్సరముల వ్యవధి చాలదు. విద్యావిధానము నందు ప్రభుత్వభాషకు ఉండవలసిన స్థానమును స్పష్టముగ నిర్ణయించలేదు. ఆంగ్లభాషా భ్యాసమును నిర్బంధము చేసిరి. ఆంగ్లభాష నిర్బంధమైనపుడు, విద్యార్థులు కష్టపడినలె గాక ఇకముందు విధిగ తను మాతృభాషగాక, మరియొకటి భాషలయందు ప్రావీణ్యమును సంపాదింపవలసియుండును. విశ్వకళాపరిషత్తు విద్యావిధానమును విచారించునపుడు క్రిందితరగతులయందలి విద్యాబోధనా పద్ధతులను కూడ విచారింపవలసి యుండును.

క్రింది తరగతులందు ఆంగ్లమునకుగాని ఒక జాతీయభాషకుగాని స్థానములేకుండచేసి ఉన్నతవిద్యాభ్యాసమున మాత్రము ఆంగ్లమును నిర్బంధము చేయుట, ఉద్యోగములు నపేక్షించు వారికి తిరిగి ప్రభుత్వ భాషాపాండిత్యము నావశ్యకముచేయుట అంత ఎన్నతగినవి నిర్ణయము గాను. కనుక ఈ తీర్మానములను అమలు జరుపుటకు పూర్వము దేశమందలి వివిధ విద్యాసంస్థల యభిప్రాయమును తెలుసుకొనుట ఉచితము; అవసరము.

భారతదేశము బ్రిటిష్ కామన్వెల్తు నందుండుట, ఉండకపోవుట యనువిషయము నిర్ధారణ కాలేదు. కామన్వెల్తులో ఉండుటే ప్రయోజనకరమను నభిప్రాయము ప్రబలుచున్నది. విద్యావిధానము నందు ఆంగ్లభాష స్థాయి, స్థానమును నిర్ణయించుటలో విద్యావేత్తలీ విషయమును కూడ దృష్టియం దుంచుకొనవలసియున్నది.

చంద్రనాగూరలో సత్యాగ్రహోద్యమం

చంద్రనాగూర్, మే 2: ప్రస్తుత ప్రభుత్వంస్థానే ప్రజాప్రభుత్వ స్థాపనకై వచ్చే వారంలో చంద్రనాగూర్‌లో సత్యాగ్రహోద్యమం ప్రారంభమౌతుందని సంయుక్త కార్యచరణసమితి ప్రతినిధి ఒకరు గ్లోబ్ విలేకరితో చెప్పారు.

ఈ ఉద్యమానికి మూడు లక్ష్యాలుంటవి. మొదటిది, ప్రస్తుత పరిపాలనా సమితి నిచ్ఛిత్తి. రెండవది, చంద్రనాగూర్ నుండి అందరు ఫ్రెంచి ఉద్యోగుల విరమణ; మూడవది, విప్పాటీకరంగా పైటిపైటో జరపవలానికి తిరిగి వాతావరణాన్ని కలిగించడానికై ప్రజాప్రభుత్వ స్థాపన—గ్లోబ్.

దామోదర్‌లోయ ప్రాజెక్టుకు మైసూర్ ఇంజనీర్?

బెంగుళూరు, మే 2: దామోదర్‌లోయ ప్రాజెక్టులు విద్యుచ్ఛక్తి అభివృద్ధికతోడ్పడుటానికి మైసూరుచీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ మనుష్యుడ్ మాయతా గారిని భారత ప్రభుత్వం కోరినదని తెలుస్తున్నది.

జోగ్ హైడ్రో ఎలక్ట్రికల్ పరిశ్రమ నందు పరిశీలనలో కావలసిన యంత్రాలను పరిశీలిస్తూ హయాత్ గారు ప్రస్తుతం బ్రిటన్‌లో ఉన్నారు—గ్లోబ్.

కచ్ సంస్థాన విద్యుత్తుపై చర్చలు

కరాంచీ, మే 2: కచ్ సంస్థాన ప్రజా పరిషద్విద్యుత్తును, ఢిల్లీ ప్రభుత్వాన్నితో కలసి యీ సంస్థాన సమస్యపై భారత సంస్థాన శాఖతో చర్చలకై న్యూఢిల్లీ వెళ్ళారు.

కచ్ మహారావు బొంబాయి నుండి ఢిల్లీకి బయలుదేరారని తెలుస్తున్నది. అంతిమ నిర్ణయం జరిగేలోగా జరిగే రాయబారాల అభివృద్ధి ఇది అని తెలుస్తున్నది. గ్లోబ్.

జునగఢ్ సమస్యపై సంభాషణలు

బాంబాయి, మే 2: భద్రతా మండలి ప్రస్తుతం చర్చించుచున్న జునగఢ్ సమస్యగా ఇండియా యూనియన్ లో చేరునా, పాకిస్తాన్‌లో చేరునా యను దానికి సంబంధించిన విషయములను కొన్నిటిని నవాబ్ సంస్థానములపై కమీషనర్ ఎన్. ఎన్. బనర్జీ సేకరించి పరిశీలించి బొంబాయి ప్రభుత్వానికి సంభాషించెను.

సౌరాష్ట్ర ప్రధాని యు. ఎన్. ఢేబర్, నిన్న రాజప్రముఖుని కలిసినారని సౌరాష్ట్ర ఘటనలను కేంద్రప్రభుత్వము కిచ్చివేయుటకుయత్నమైతే తమ ఢిల్లీలో జరిపిన సంభాషణలను విరమించెను.

పాలస్తీనా యుద్ధం

(1-వ పేజీ తరువాయి)

మనకు తెలియబోయున్న కొన్ని బ్రిటిష్ సైన్యములు పశ్చిమాసియా నుండి తిరిగి స్వదేశానికి తిరిగి రప్పించుచున్నారు.

యుద్ధ జెరుసలేములోనూ తెరువాత పాలస్తీనా అంతటికన్నీ యార్థికమగు ఒప్పందికి ఒకటి సాధించవలెనని బ్రిటిష్ వారి ప్రయత్నము.

గతరాత్రి బాష్లాలో 240 బ్రిటిష్‌వారి కలు దిగినరని తెలియుచున్నది. ఇక్కడ బ్రిటిష్‌వారి మధ్యవర్తిత్వమున అరబ్బులకు యూదులకు సంధిరాయబారములు నడుచుచున్నవి.

హగానావారి స్థావరంనొద్ద అరబ్బులు జరిపిన ఒకదాడి మినహాగా నిన్నరాత్రి జెరుసలేములో చెప్పదగిన యుద్ధచర్యలేమీ జరుగలేదు.

సిరియా సైన్యాల కేంద్రీకరణ

బెరూట్, మే 2: సిరియా ప్రభుత్వ సైన్యములు పాలస్తీనా ఉత్తర సరిహద్దున ఉన్న బాటిహా సమీపంలో కేంద్రీకరించబడుతున్నవని యూదుల హగానాసంస్థ ప్రతినిధి ఒకడు నేటిరాత్రి ప్రకటించెను. పాలస్తీనా ఉత్తర ప్రాంతములో పరిస్థితి ప్రశాంతముగ నున్నదనీ, కాని త్వరలోనే అరబ్బులు విరిగి దాడిచేయుచున్నదని ఊహించవలసి యున్నదని. విశ్వకళాపరిషత్తు విద్యావిధానమును విచారించునపుడు క్రిందితరగతులయందలి విద్యాబోధనా పద్ధతులను కూడ విచారింపవలసి యుండును.

తూర్పు పాలస్తీనాలో జోర్డాన్ నది ఒడ్డున ఉన్న మిహ్రోల్ హయాట్టాన్ అను ఒక యూదు నివాస ప్రాంతము సమీపములో సిరియా సైన్యములు కేంద్రీకరించబడి ఉన్నట్లు హగానా నేడు ప్రకటించెను.

ఎరువగాలిరేలోని యూదు ప్రాంతములపై సిరియా లెబనాన్ సైనికులు జరుపుచున్న దాడియొక్క తీక్ష్ణత క్రమేణ తగ్గిపోవుచున్నదని సైనికులు దుస్తులమీద వారి జాతీయ చిహ్నములేవీ కనిపించలేదనీ, హగానా ప్రతినిధి ఒకడు ప్రకటించెను. యూదులు అరబ్ సైన్యములతో పోరాడి సఫావ్‌కద్ద కీలకస్థానములో ఉన్న ఒక అరబ్ గ్రామమును వశపరుచుకొన్నారని తెలియవచ్చినది.

అధికారవర్గము ప్రకటన

డెమాస్కస్, మే 2: సిరియా సైన్యములు పాలస్తీనాలోకి ప్రవేశించిన వన్న వార్త యథార్థమని అధికార వర్గములు ప్రకటించినవి. సిరియా ప్రభుత్వము పాలస్తీనానుండి కచ్చు అరబ్బు కాందిశీకులకు 20 వేల మంది వరకూ ఆశ్రయము ఇవ్వగలదని అధికారశాఖ నేడొక ప్రకటన జరిగెను.

ఆదే నాయకులు అమ్మాన్‌లో జరిపిన సమావేశము పరిస్థితులు నిర్వగలదనీ, అరబ్ జాతులకు త్రివర్షలోనే వాటా చేస్తానైనవార్త చేరినపనిగలదనీ, లెబనాన్ ప్రధాని నేడు బైరూట్‌కు బయలుదేరుటకు మంగళ ఒక్కటే ఉపన్యసించుచున్నదని చెప్పెను.

ట్రాన్స్ జోర్డాన్‌లో జరిగిన సమావేశమునకు హాజరై సిరియా, లెబనాన్ నాయకులు నేటిరాత్రి స్వదేశములకు తిరిగివచ్చిరి.

ఇరాక్‌లో స్వచ్ఛంద సైనికుల సమీకరణ

బాగ్దాద్, మే 2: ఇరాక్ దాడి ప్రధాన మంత్రియున్నూ, అరబ్ "విమోచన సైన్యములకు" ఇన్‌స్పెక్టర్ జనరలున్నూ అయిన "జనరల్" బాహాఅల్‌హాషిమీ స్వచ్ఛందసైనికులను సమీకరించు విషయమై వచ్చలు జరుగుటకు నేడు బాగ్దాదుకు వచ్చెను. మౌలస్థానుండి వచ్చు ఆయన కాందిశీకులకు ఇరాక్‌లో ఆశ్రయ మివ్వబడునని ఇరాక్ ప్రభుత్వము నేడు అధికార పత్రికా ప్రకటించెను.

కార్యవర్గ తీర్మానాలు

(1-వ పేజీ తరువాయి)

నాడకాశము లుండవలెనని, సమాన ప్రతిపత్తి యుండవలెనని నేను నమ్ముచున్నాను.

ఈ క్రింది పట్టికలలో నా వాదాంశములు వ్యాఖ్యా మూలించబడినవి కలాపమునకు లేదా కళాపములకు నేను ప్రతిరోజు కొంతకాలమును క్రమము లెప్పుడుండా వినియోగించుచున్నాను. (1) మతేతరభక్తి (2) అస్పృశ్యతా నివారణ నము. (3) సిద్ధ వాసిష్ఠ నిఘంటువు. (4) భారతి (5) జతర గ్రామపరిశ్రమలు (6) గ్రామ పారిశుద్ధ్యము (7) నూతనలేక ప్రాతిపదిక విద్య (8) వయోజనవిద్య (9) ఆరోగ్యమునకు, పరిపంపించిన విద్య (10) స్త్రీల ఉద్ధరణము (11) రాష్ట్రభాష, రాష్ట్రీయభాషల వ్యవహారము (12) అస్పృశ్యతానివారణకై కృషి (13) పరిశ్రమలకు కట్టుబట్టుటలకు సంస్థల నేర్పరుచుట (14) కార్మికులకు కట్టుబట్టుటలుగా సంస్థల నేర్పరుచుట (15) విద్యార్థులకు కట్టుబట్టుటలుగా సంస్థల నేర్పరుచుట (16) ఆదివాసులకు సేవ (17) గ్రామీణ కార్యక్రమము (18) పార్టమెంటరీ కార్యక్రమము (19) కాంగ్రెసు సమన్వయ సంఘటితము సాధించుట. లేదా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ లేక ఏ. ఐ. సి. సి. నిర్దేశించు మరే కార్యక్రమములు వైనను.

ప్రత్యేక సభ్యత్వము, అంగనిర్మాణము, కార్యక్రమము కలుపుట రాజకీయ, మతేతర సంస్థలతో నేను సభ్యుడను కానను. ఏప్రిల్ 31 నేటివరకు నేను తు॥ పంజాబును గూర్చి ప్రత్యేకముగా చేసికొంటిని. పు॥ పంజాబు కాపరవర్గాలో గాని, రాజ్యాంగ సభ్యులలోగాని, మరే రాజకీయ సంస్థలలోగాని మేము సభ్యులము కాము అని ఒకభాగములో గ్రహింపబడునేనే దియుల తూర్పు పంజాబులో కలుపబడ్డ ప్రాంతి అవిభక్త పంజాబు ప్రతినిధులు ఒక యుండురూపే ప్రతినిధులుగా నుండరు. ఈ నిబంధన బెంగాలుకుకూడ వర్తించును.

ప్రజాసంఘములు

కాంగ్రెస్ సంఘము లనగు

అ. భా. సంస్థాన ప్రజాపరిషత్ స్థాయి సంఘ తీర్మానము సమర్థించి రిత్యన బహిరంగసమావేశము జరుగునపుడు ప్రజా మండలులు పనిచేయుచుండును. సంస్థాన ప్రజా పరిషత్తు దర్శనీయము విషయమై వారు బహిరంగ సమావేశములో అంగీకరించి నట్లయ నుగా వింటిని. ఐనప్పటికి మహాకాలములో ప్రజామండలులు కాంగ్రెస్ విధానమునకు అనుగుణముగా వ్యవహరించు పరిస్థితి యుండుటచేత ప్రజామండలులు కాంగ్రెస్ కమిటీలుగాను, ప్రాంతీయ సంఘములు రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘములుగాను అంగీకరించబడవలసి యుండునాలయు. తీర్మానించ బడుచున్నది. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ సంఘ సభ్యులు సంఘము చేయు లక్షిన పత్రికలపై ఈ ప్రజామండలుల సభ్యులు గూడ సంతకము చేయవలెను. (అ. ప్రే.)

ఉభయ అధినివేశముల మైత్రి

సుసాధ్యమని శ్రీ ప్రకాశ ప్రకటన

కాశీ, మే 2: ఇండియా పాకిస్తాన్‌ల మధ్య సంబంధములు చుంయుండు చక్కబడే అవకాశములున్నవని పాకిస్తాన్‌లోని భారత హైకమీషనర్ శ్రీ ప్రకాశనేడు ఘట్టిగా చెప్పినారు.

మొన్న జరిగిన ఉభయ అధినివేశస్థుల సంభాషణ ధోరణిచూడగా, పూర్వపు తగవులమనసలని మైత్రికి ఉభయులూ సుముఖంగా ఉన్నట్లు తనకుతోచినదని శ్రీ ప్రకాశ అన్నారు.

ఇండియా పాకిస్తాన్‌లలో ఒక అధినివేశంనుండి మరొకదానికి బ్రిటిష్‌వారికైనా ప్యాసుపోర్టు నిబంధనలు ఇకముందు కద్దు చేయబడగలవనీ, వాని జ్యాసి బంధనలు, ఉత్తరప్రత్యుత్తర నిబంధనలుకూడ తొలగి పోగలవనీ ఆయన వివరించినారు.

తూర్పు బెంగాల్ అల్ప సంఖ్యాకులను గూర్చి దేవ్వడూ, పశ్చిమ పాకిస్తాన్ మైనారిటీలకంటె ఇక్కడి వారిస్థితి వేయి రెట్లు బాగున్నదనియూ, సింధురాష్ట్రాలలోని 14 లక్షలమంది హిందూసిక్కులలో 8 లక్షలమంది అప్పుడే భారతదేశమునకు వలస వచ్చి వేసిరనియూ, మరొక 4 లక్షలమంది వెలకాక లక్షచొప్పున వలసరాగలరనియూ శ్రీ ప్రకాశ వివరించి, రక్షణార్థము దిగబడిన స్థిరాస్తులకు 16 కోట్ల రూపాయలకుపైగా ఉండునని ఆయన అన్నారు.

"మీరు సోషలిస్టులతో చేరినవారా" అని ఒక విలేకరి అడుగగా తాను ఫేబియన్ సోషలిస్టునని ఆయనఅనెను.

మౌంట్‌బాటెన్ ఉద్యోగకాలం పొడిగింపు?

'రేనాల్డ్స్ న్యూస్' సూచన

లండన్, మే 2: లార్డు మౌంట్‌బాటెన్ ఉద్యోగవిధ్యుక్తులపై జరిగే ఊహాగానాలను శ్రద్ధగా పరిశీలిస్తూన్న రాజకీయవర్గాలవారు, ఆయన మరికొంతకాలం వరకు భారతదేశ గవర్నర్ జనరల్ స్థానం నుండి విరమించడని విశ్వసిస్తున్నారు. జూన్‌మాసంలో జరిగే బర్మా యుద్ధవిరమణ పునస్సమీక్షణ సందర్భంలో అధ్యక్షులుగా ఉండడానికి ఆయన బ్రిటన్ వస్తాడు. ఆ లేదు వారి, మరికొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి భారతదేశానికి లోబడ్డవనాని? ఇండియా తిరిగి వెళ్ళుతాడు.

మరి అరమాసాలవరకు మౌంట్‌బాటెన్‌ను గవర్నర్ జనరల్‌గా వుంచుకోడానికి భారతప్రభుత్వం ఉద్దేశిస్తున్నదనీ, "బహుశా హైదరాబాదుసమస్యను కాంతియుతంగా పరిష్కారపరచేయడానికి ఆయన ఈసరకంగలదనీ వారు తలుస్తున్నారనీ", 'రేనాల్డ్స్ న్యూస్' పత్రిక ప్రత్యేకించి వ్రాశాడు. —గ్లోబ్

కాంగ్రెసును దూషించలేదని అంబేద్కర్ సంజాయిషీ

న్యూఢిల్లీ, మే 2: లక్నో ఉపన్యాసములో తాను కాంగ్రెసు సంస్థను మంత్రివర్గమందలి తరచుమాటలను విమర్శించినట్లుగా ఇటీవల పత్రికలలో ప్రచురితమైన వార్త సంపూర్ణ అసత్యమని చెప్పవలసి వస్తుందని బి. ఆర్. అంబేద్కర్ నేడీ ప్రకటన కావించెను:

ఏప్రిల్ 25 వ తేదీన లక్నో షెడ్యూల్డు తరగతుల సమావేశమందు నేను చేసిన ఉపన్యాసమును పత్రికలు బిక్కృతమొనర్చి రెండ్రు తప్పుగా ప్రచురించినవి. అందుచే లక్నోలో నేను చేసిన ఉపన్యాస సారాంశమును యథాతథముగా ప్రకటించి, పరిస్థితిని విశదపరచుట అవశ్యకమని భావించుచున్నాను. నేనా నాడు చేసిన ఉపన్యాసములో ఈ క్రింది విషయములను సమర్థనా మిష్య ప్రయత్నించితిని.

(1) అమాత్యప్రియ రాయబారమువచ్చి వెళ్ళిపోయినప్పటినుంచి నేను మౌనముగా ఎందుకు ఉండవలసివచ్చినది?

(2) కాంగ్రెసు ప్రభుత్వములో ఎందుకు చేరితిని?

(3) నాభవిష్యత్కార్యక్రమం ఏమిటి?

మొదటి నాలుగు నేలిచ్చిన సమాధానము:— షెడ్యూల్డు తరగతుల పరిస్థితి అధ్వాన్నముగా అయోమయముగా నుండెను. కర్తవ్యము తోచకుండుటచేతనే నేను మౌనము వహించితిని. ఇక రెండవ విమర్శకు నేను ఇచ్చిన ప్రత్యుత్తరం చేయవలెనా:

నేను మొదటినుండీ కాంగ్రెసుపై ప్రతికూలుడన్నమాట వాస్తవమే. కాని సహకారములవలన సాధించదగినది ఏమైనఉన్నయెడల సహకరించుటలో తప్పులేదని నా అభిప్రాయము. నూతన రాజ్యాంగములో అధ్యాయములు ప్రత్యేకరక్షణలు సాధించుటకు వీలుకాగలదను ఉద్దేశ్యంతో ప్రభుత్వంలో చేరితిని. నేడు ప్రభుత్వములో సాల్గొనుటవలన షెడ్యూల్డుతరగతులకు కొంత లాభము కలిగినదన్న మాటకూడ వాస్తవము.

ఇకపోతే మూడవ ప్రశ్నకు సమాధానమిస్తూ నేను చెప్పిన మాట లివి:

షెడ్యూల్డు తరగతులకు కాంగ్రెసులో చేరుటవల్ల ప్రయోజనమేమీ ఉండదు. కాంగ్రెసు నిష్పక్షంగా నున్న ఇల్లులాగా వున్నది. కాంగ్రెసువాళ్ళ కొంతమంది కాంగ్రెసులోంచి తీసివేయి ప్రతికూల పక్షముగా ఏర్పడవలెననియోచిస్తున్నారు. అదికాక ప్రతికూలపక్షముంటూ ఒకటి లేనిచో సరిపోలనట్లు పర్యవసానముగా జరుగును. షెడ్యూల్డు తరగతులు కాంగ్రెస్‌లోగాని సోషలిస్టుపార్టీలోగాని దేనిలోను చేరకుండా స్వతంత్రులయిన ఒక తృతీయ పక్షముగా ఏర్పడినట్లయితే, ఎక్కువ ప్రాబల్యము సంపాదించుకోడానికి వీలవుతుంది. కాబట్టి తృతీయపక్షముగా ఏర్పడవలసిన చర్యలను తీసుకొని అట్టి వ్యక్తుల స్వాతంత్ర్యమును నిరోధించుట అవసరమనియూ చెప్పితి. శ్రీ రంగారెడ్డిగారు కూడా ఈ సరణిని ప్రతిఘటించుచూ ప్రసంగించిరి. ఏ పార్టీ ప్రభుత్వమునైనా సరే పడగొట్టుటకు యత్నించు సాక్షుల ఇతర పార్టీలకున్నదని ఘనుడు గాంధీగారు సమాధానమిచ్చిరి. అధికారము ప్రభుత్వం దుర్వినియోగం చేయుచున్నదనీ, దీనినుండి ప్రజలకు రక్షణ ఉండవలెననీ ఘనుడు గారు చెప్పిరి. వారి సవరణను ఓటుకు పెట్టగా వీగిపోయింది.

జయకర్, జగదీశ్ ప్రసాదుల ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

స్థితి యిప్పటికంటె హీనముకాకుండును. దేశమును పారిశ్రామిక దేశముగా చేయుట యిప్పటి ప్రత్యేక సమస్యయై యున్నది. దేశములో గొప్పపరిశ్రమలు లేక పోయినయెడల అన్యులవలన ఉపద్రవము సంభవించుగానున్న ప్రస్తుత ప్రమాదములో భారతదేశము తనకు యుపయోగమైన వైద్యమును పుచుకొన్న కొనవలెను. మన దేవలకు కావలసిన ఆయుధములు మనకుండవలెను. ఇంతేగాదు మన ఆయుధములలో విశేషభాగమును మనమే నిర్మించుకొనవలెను. కామన్‌వెల్తులో మనము సభ్యులమైనయెడల యిట్టి ప్రధానమైన పనిలోమనకు చాలాసహాయము చేయగలదు. కామన్‌వెల్తునుండి విడిపోయిన యెడల మన కోరికను శాంతింపవచ్చును. మనజాతి స్వతంత్రమైన దనుట ఈ త్యాగమును మనకు కలుగచ్చును. కాని మన నూరున ప్రతిపత్తి యెడ్డుగా గ్రహింపబడుటకును లేక అది శీఘ్రముగా యభివృద్ధిపరుచుటకును అది సాధకమౌతుందా? ఇండియను అమెరికా ప్రజలు బాగుగ అర్థంచేసికొనుటకు కొంతకాలమగునా?

బ్రిటిష్ కామన్‌వెల్తులో నుండుటచే భారతదేశమును అవ్యక్తి శ్రేయము నిచేయు తలపడుచుండుటచేత, ఇతరులు బలీయముగాను గొప్పవిగాను నుండుటగాను దుష్ఫలితమైన ఈ పరిస్థితి నడ్డగించు ప్రయత్నములను వెంటనే ప్రారంభించు పరిస్థితులు తలెత్తినవి.

ప్రత్యేక మహిళా పోలీస్ ఆఫీసర్లు?

మద్రాసు, మే 3: మద్రాసు ప్రభుత్వము స్త్రీలను స్పెషల్ పోలీసు ఆఫీసర్లుగా నియమించవలెనని ఆలోచించుచున్నట్లు తెలియుచున్నది.

మంచుగా చెన్నపురిలో జట్టి నిరూపుకకులను పనిచేసి, అలి జయప్రదమగుట చవిచేయ ప్రారంభించిన వివిధజిల్లాలలోకూడా ప్రభుత్వము మహిళాపోలీసు ఆఫీసర్లను వేసెదరు.

ఉపాధ్యక్ష అభ్యర్థి టెయిలర్ అరెస్టు

బర్మింగ్‌హామ్ (అలబామా), మే 2: హైస్కూలు పక్కం తరఫున అధ్యక్షుడవనికి పోటీచేయబోయే గ్లెన్ టెయిలర్‌ను గతరాత్రి పోలీసులెరెస్టుచేసిరి. నిన్న జరుగుతున్న ఒక నీగ్రో యువజన సమావేశంలో ఉపన్యసించుటకు టెయిలర్ వచ్చుచూ, తెల్లవారు ప్రవేశింపవలసినవారిని వదలి, నీగ్రోల మార్గంద్వారా లోపలికి వచ్చినాడట. అందుచే అతను నిర్బంధింపబడినాడు. 300 డాలర్లు జామీను నిచ్చినచో అతడు వదలిపెట్టబడగలడు.

కార్మికమంత్రుల మహాసభ

ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, మే 3: ఇండియాలోని వివిధరాష్ట్రాల, సంస్థానాల కార్మిక మంత్రుల సమావేశము నేడు భారత ప్రభుత్వ కార్మిక శాఖామంత్రి జగ్జీవన్ రాంగారి అధ్యక్షతన ప్రారంభ మైనట్టు ప్రారంభమయ్యెను. ఈ సమావేశము రేపు కూడ జరుగగలదు. నేటి సభలో వివిధ ప్రాంతముల కార్మిక సమస్యలపై సభ్యులు చర్చ జరిపిరి.

వెనకబడిన ప్రాంతాల రక్షణ

(1-వ పేజీ తరువాయి)

నాగరిగాని అయియుండవలెననియు ప్రతిపాదించిరి. ఆయన యింకా రెండవ సవరణలుకూడా ప్రతిపాదించిరి.

శ్రీ నారాయణస్వామి నాయుడుగారు యీ సవరణలను బలపరచిరి.

శ్రీ యస్. బి. ఆదిత్యన్‌గారు మాట్లాడుతూ మనం యిక్కడి గానించే ప్రతి శాసనము కూడా వ్యక్తిగత స్వాతంత్ర్యమును కొంతైనా భంగపరచి తీరుతుందనియు ప్రజాప్రభుత్వమునకు వ్యతిరేకులుగా నుండి ప్రభుత్వము యనల ద్రోహమును తలపెట్టేవారిమీద ప్రభుత్వం అవసరమైన చర్యలను తీసుకొని అట్టి వ్యక్తుల స్వాతంత్ర్యమును నిరోధించుట అవసరమనియూ చెప్పిరి. శ్రీ రంగారెడ్డిగారు కూడా ఈ సవరణను ప్రతిఘటించుచూ ప్రసంగించిరి. ఏ పార్టీ ప్రభుత్వమునైనా సరే పడగొట్టుటకు యత్నించు సాక్షుల ఇతర పార్టీలకున్నదని ఘనుడు గాంధీగారు సమాధానమిచ్చిరి. అధికారము ప్రభుత్వం దుర్వినియోగం చేయుచున్నదనీ, దీనినుండి ప్రజలకు రక్షణ ఉండవలెననీ ఘనుడు గారు చెప్పిరి. వారి సవరణను ఓటుకు పెట్టగా వీగిపోయింది.

ప్రాంతీయభాషలో ఉన్నతవిద్యా బోధన

(1-వ పేజీ తరువాయి)

నున్న సమయములనే ఈ పదకోశములో పొందుపరచవలెనని కమిటీవారు నిర్ణయించినది. బోర్డువారు పారిభాషిక పదకోశమును రచించుటలోగాని, రాష్ట్రీయులతోనూ, విశ్వవిద్యాలయములతోనూ కూడా సంప్రదించి వారిసలహా సహాయములను పొందవలయును. కేంద్రప్రభుత్వమువారు బోర్డువారి కార్యనిర్వహణకు కలిసిన ధన సహాయము మంజూరు చేయవలెననీ, బోర్డువారు తమ నియమిత కార్యమును 5 ఏళ్ళలోగా పూర్తిచేయవలెననీ కమిటీవారు తీర్మానించిరి. భాషా విషయికముగా అల్పసంఖ్యాకులైన వారి ఇబ్బందులను తీర్చుటకు వివిధ విశ్వవిద్యాలయములకు కొన్ని అదనపు అధికారములను (ఎక్స్ట్రా టెరిటోరియల్ జూరిస్డిక్షన్) ఇచ్చుట అవసరము కావచ్చునని, ఈ విషయమును కేంద్రప్రభుత్వము శ్రద్ధగా పరిశీలించవలెనని కమిటీవారు మరొక తీర్మానము కావించిరి.

ఫెడరల్ పబ్లిక్ సర్వీస్ కమిషనర్‌వారు విద్యార్థులకొక్క అయాప్రాంతీయ లేక రాష్ట్రీయప్రభు

ఆంధ్రదేశములో ఎక్కువగా బహుమతులు పంచిన గ్యారంటీ కంపెనీ

రూ. 25,000 గెలవండి!

వర్గ్ నెంటు రిజిస్టర్డు నెం. 642. పోటీ నెం. 3.

దీయొక్క సీలు అన్నరు మద్రాసు ప్రెమియరు బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారివద్ద సీలుచేసి వుంచడమైనది. సీలు అన్నరులో అంతా రైటుగా పంపినవారికి రు. 15,000 అం మొదటి బహుమతి. మొదటి రెండుకరుపలు రైటుగా పంపినవారికి రు. 6,500 అం రెండవ బహుమతి. మొదటి ఒకకరుప రైటుగా పంపినవారికి రు. 2500 అం మూడవ బహుమతి. మొదటి రెండుసంఖ్యలు రైటుగా పంపినవారికి రు. 1,000 చొప్పున బహుమతిన్నీ యివ్వబడును.

62

పోష్టుచేయుటకు ఆఖరుదినము 15-5-48

ఫలితములు 25-5-48

ప్రవేశరుసుము 1 చతురమునకు రు. 1/-
6 చతురములకు రు. 5/-లు.

యీ చతురములో 8 మొదలు 23 వరకుగల సంఖ్యలు వాడి, అడ్డమూ, నిలువు, మూలగాగాని వేసి కూడినచో 62 మొత్తం రావలెను. ప్రతి చతురములోను ఒకసంఖ్య ఒకసారి మాత్రమే వాడవలెను. ప్రవేశరుసుము మనియార్డరుద్వారాగాని, పోష్టల్ ఆర్డర్ ద్వారాగాని పంపి, తెల్లకాగితంపైన దొన్ని చతురములైనా వేసి 6 చతురములకు రు 5/-లు చొప్పున పంపవలెను. మనియార్డరు కట్టిన రశీదు చతురములతోపాటు పంపవలెను. ఫలితములకు రు 0-1-6 కవరుపై మీ అడ్రసు వ్రాసి పంపవలెను. ప్రవేశరుసుములను బట్టి పై బహుమతులు సామ్ము మార్చబడును. ఈ పోటీ విషయములో మేనేజరుగారి తీర్పు ఖాయముగా నుండును. మద్రాసులో వున్నవారు మా ఆఫీసుకు 15-5-48 తేది సా॥ 5 గం. ల వరకు వచ్చి చతురములు సామ్ము కట్టవచ్చును.

54

మనియార్డర్లు చతురములు యీ క్రింది అడ్రసుకు పంపవలెను.

నెం 1 సీలు అన్నరు

13	11	16	14
18	8	19	9
17	15	12	10
6	20	7	21

The Prabhat Trading Co., (A·M).
16, Sunkuramachetty Street, Madras 1.

రాబిన్సన్స్ పేటెంట్ బార్లీ

తరతరాలనుండి ప్రసిద్ధికెక్కింది
ఇప్పటికిని అతిశ్రేష్ఠమైనది
★
దిగుమతి నిషేధాలవల్ల సరుకు
మితముగా మాత్రమే లభిస్తుంది
★
అట్లాంటిస్ (తూర్పు) లిమిటెడ్, 20/1 చేట్లా రోడ్డు, కలకత్తా.

ARBXITO

కోతలు, గాయములు, చర్మవ్యాధులకు క్యూటికూరా కావాలి

ముఖ్యంగా వుండడంలోపం ప్రతీచర్మ వ్యాధికి క్యూటికూరా ఆయింటుమెంటు వాడండి. దాని కమనీయకరిచే దివ్యనివారక స్పర్శ, మంటను తగ్గిస్తుంది, చర్మమును చక్కపరచును.

క్యూటికూరా ఆయింటుమెంటు

తంతి: 'ART' తిరుచినాపల్లి.

అభరణాలకు శ్రేష్ఠమైనది.

ఆర్టు స్పెషల్ వజ్రములు

(రిజిస్టర్డు)

Manufacturers:

తిరుచ్చి ఆర్టు డైమండ్ వర్క్సు

ప్రొప్రయిటరు: వి. వి. రామయ్యర్,
130, పెద్ద బజారు వీధి, తిరుచినాపల్లి.

బాలు దీపపు, లాంపు వత్తులు, అల్లికతాళ్ళు, కుట్టుదారపు బంతులు మొదలైనవి తయారుచేయువారు.

మీ వైద్యుడు మీకు చెప్పగలడు



మిల్క్ ఆఫ్ మగ్నీషియాకంటె నమ్మదగిన చిగుళ్లను కాపాడునది మరియొకటి లేదు. ఫిలిప్సు టూత్‌పేస్టు మీకు పూర్తిరక్షణ నొసగగలదు. ఎందువల్లనంటే 75% కంటెగా పేరైన ఫిలిప్సు మిల్క్ ఆఫ్ మగ్నీషియా అందులోగలదు. వైద్యశాస్త్రానికి తెలిసినంతవరకు, దంతక్షయమునకు ఆమ్లములను నివారించుటలో ఇది అమోఘమైనది.

ఫిలిప్సు మిల్క్ ఆఫ్ మగ్నీషియా టూత్ పేస్టు

నిజాం నవాబుగారి నూతన ఫర్మానా

వైద్యగారి అభిప్రాయంతెలిసికొన ప్రభుత్వ ప్రయత్నం

హైదరాబాద్, మే 2: స్థానిక సెంట్రల్ జైలులో డిటెన్యూగావున్న ఖాశీ నాథరావు వైద్యగారిని ప్రభుత్వంతరఫున ఎవరో కలుసుకొని, నిజాంగారి ఫర్మానాపైనను, ప్రధానిగారి ఉపన్యాసముపైనను వారి అభిప్రాయములను కనుగొన ప్రయత్నించినట్లు తెలిసినది. విడుదలచేసినచో అక్రమకార్యకలాపములలో పాల్గొనకుండ నందురా అనికూడా వైద్యగారిని అడిగిరట. ఇందుకు సమాధానముగ వైద్యగారు, జైలులోవుండి తమ అభిప్రాయములను వెల్లడింపజాలరని, అయినను తమ అభిప్రాయములేమో తెలుపుతున్నా తమతోటివారి ప్రకటనలలో గ్రహింపవచ్చునని, అనిరట. రెండవ ప్రశ్నవిషయమై, తమను అట్టి ప్రశ్న అడుగుట అవమానించుటే అని, తాము అందుకు జవాబిచ్చుట మరింత అవమానకర విషయమని వారనిరి.

నేడు మరల నారాయణగూడా పబ్లిక్ స్టాఫీసువద్ద ఒక క్రేలుడుజరిగెను. రెండురోజులలో ఇది నాల్గవక్రేలుడు.

ఫర్మానాపై బెంట్వూగారి విమర్శ

బొంబాయి, మే 1: నిజాం సంస్థాన కాంగ్రెస్ కార్యాచరణ సంఘాధ్యక్షుడు దిగంబరరావు బెంట్వూగారు నవాబుగారి ఇటీవల జారీచేసిన ఫర్మానా ప్రధానసమస్యనే విస్మరించినదని, ఇది ఏమియు ప్రయోజనములేదని, ప్రధాన సమస్యయయిన రాజ్యతాయుల ప్రభుత్వస్థాపనకు యంగీకరించి, సమస్తవిషయములు సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షునితో సంప్రదించి నిర్ణయములు చేయవలెనని ఒక ప్రకటన చేసింది.

విజయవాడలో 144 వ సెక్షన్

విజయవాడ, మే 1: 'మే' దినోత్సవము సందర్భమున సోషలిస్టులకు, కమ్యూనిస్టులకు సంఘర్షణలు జరుగవచ్చునని, ఆ ద్వారా శాంతికి భంగము కలుగవచ్చునని ఉద్దేశించి స్థానిక సబ్‌డివిజనల్ మేజస్ట్రేటుగారు నేటినుండి 15 రోజులపాటు ఈ పట్టణ హద్దులలోనూ, చుట్టూ 5 మైళ్ల ప్రాంతములోనూ సోషలిస్టులు, వారి సానుభూతిపరులూ జమాలంగయుగాగాని, ప్రత్యేకముగాగాని ఊరేగింపులు, సభలు జరుపరాదని 144 వ సెక్షన్ ప్రకారం నిషేధించిరి. సోషలిస్టు ప్రముఖులు గుత్తా రాజారావు, జలసం రామకృష్ణరావుగార్లపైకూడ ఈ ఉత్తరువు జారీచేసిరి.

మద్రాసు రేడియో

బుధవారం, మే 5

మద్రాసు 2. ఉ. 7-0 స్వాగతం 7-10 తెలుగులో వార్తలు 7-20 కార్యక్రమాలు 7-30 పి. విశ్వనాథం కీర్త. 8-0 ఇంగ్లీషులో వార్తలు 8-15 కార్యక్రమాలు 8-30 వ్ల. జేకి 9-0 ముగింపు.

మ. 12-30 ఎన్. పి. జయలక్ష్మి వీణ 1-0 తమిళ కార్యక్రమం 1-30 ఇంగ్లీషులో వార్తలు 1-40 కార్యక్రమాలు 2-0 గోటు వాద్యం 2-5 తెలుగులో వార్తలు 2-15 కె. పళనిస్వామి ఒకయాడ్ 2-45 కార్యక్రమాలు 3-0 ముగింపు.

సా. 4-0 స్త్రీలకు (ఇంగ్లీషు) 4-30 కార్యక్రమాలు 5-0 ముగింపు.

సా. 5-30 యస్. ఏ. రహ్మాన్ సితార్ 6-0 ఇంగ్లీషులో వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-20 మళయాళంలో వార్తలు 6-30 గ్రామస్థులకు 7-15 తెలుగులో వార్తలు 7-30 కృష్ణలీలలు వాలతీదేవి 7-45 తమిళ ప్రసంగం 8-0 కళాతీత వ్యక్తులు గోపాలకృష్ణగారి నాటిక 8-30 ఆర్. కె. రామనాథన్ స్వామి తిరువాల్ గీతాలు 9-0 ఇంగ్లీషులో వార్తలు 9-15 ఆకస్మిక వస్తువుల ఉత్పత్తి, కొనతి డా॥ ఆరగప్పచెట్టిగారి ఇంగ్లీషు ప్రసంగం 9-30 కార్యక్రమాలు (మద్రాసు I లో బి. బి. సి. వార్తలు) 9-40 వేణుగానం 10-0 కార్యక్రమాలు 10-30 ముగింపు.

షిల్లీ రేడియో (41.15 మీటర్లు) సా. 7-5 సితాయిల కార్యక్రమం. (338.6 మీటర్లు) రాత్రి 10-10 పద్మావతి సాలిగ్రామ్ గానం ఉస్తాద్ బుందూఖాన్ సారంగి.

బొంబాయి రేడియో (244 మీటర్లు) సా. 4-30, సా. 7-15 లీలా నాస్క లేకర్ గానం. రాత్రి 9-45 మా బొంబాయి—ఇంగ్లీషు ప్రసంగం. 10-0 సరు కృష్ణులు-వ్ర్ధ్ధి యు గాయనా చార్య రామకృష్ణ ఘటవాద్ గారి స్వరాలు.

లాహోర్ రేడియో (193.5 మీటర్లు) ఉ. 9-0 ఫైజాబాద్ ఆలీఖాన్ సితార్ యస్. యం. జోషీ థేయాలో. రాత్రి 7-45 జానపద సంగీతం, వెంగాలీ ఆర్. యస్. కేర్‌గారి హిందీ ప్రసంగం. 8-15 ధ్రువజ్యోతి- గాంధీ మహాత్ముని శాంతి సందేశం, విశ్వభ్రాతృత్వ ప్రబోధంగురించి ఆచార్య నరేంద్ర దేవగారి ఇంగ్లీషు ప్రసంగం.

ఆంధ్ర విశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు

బ్రాత్తేగు, ఏప్రిల్ 30: ఈ సంవత్సరం ఏప్రిల్‌లో జరిగిన ఈ దిగువ పరీక్షలలో ఈ దిగువ నంబర్లవారు ఉత్తీర్ణులయిరి.

యం. బి. బి. యస్.

ఒకటవ భాగం:—118 119 120 121 122 123 124 125 126 127 128 129 130 131 132 133 134 135 136 137 138 139 140 142 143 నుండి 146.

రెండవ భాగం:—(రెండవ తరగతి) 142 143 147 148 150 155 156 157 158 159 161 164 165 166 168 169 నుండి 170.

ఫోరెన్సిక్ మెడిసిన్‌లో 145 నంబరు విద్యార్థి మాత్రమే.

మెడిసిన్‌లో-140 145 146 163.

సర్జరీలో-140 145 152 154.

మిడ్ వైఫరీలో-145 146 149 152 154 162 163.

141 నంబరు విద్యార్థి పరీక్షాఫలితం తర్వాత ప్రచురిత మగును.

టాన్సిటరీ రెగ్యులేషన్స్

రెండవ తరగతి: 172 మాత్రం.

మిడ్ వైఫరీలో-171 మాత్రం.

ఎం. ఎస్. డిగ్రీ పరీక్షలో-174 176.

గ్యానాకోలజీ ఆబ్ స్టాట్రిక్స్ డిప్లొమా పరీక్షలో 182 183.

రంగారావు పర్యటన

విజయవాడ, మే 1: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగారావు యీనెలలో ఈప్రకారము సంచారం చేయనున్నారని ఆసందర్భంలో వారు గాంధీ జాతీయ స్మారకనిధి వసూళ్లు గూడా చేసెదరని రాష్ట్రకాంగ్రెస్ కార్యదర్శి ప్రకటించుచున్నారు:

మే 7, 8, 9 పశ్చిమకృష్ణాజిల్లా, 10, 11, 12, 13 కర్నూలుజిల్లా, 15 కడప జిల్లా, 16, 17, 18 అనంతపురంజిల్లా, 20, 21 పశ్చిమ గోదావరిజిల్లా, 23, 24, 25, 26 తూర్పు గోదావరిజిల్లా, 27, 28, 29, 30 దక్షిణ విశాఖజిల్లా.

మే 5, 6 తేదీలలో విజయవాడలో వుంటి రాష్ట్ర జమీన్‌దారు మహాసభ రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గసభలలో పాల్గొందురు.

భోగముమేళము చేసినవారిపై ఛార్జి

మంతేపేట, మే 1: ఇచ్చట శ్రీరామనవమి పుత్సవం సమయమున భోగముమేళం చేసియున్న పసలపూడివారైన రాగ్రామస్తులు బోగసువారిపైనను, ఇంటలకు ప్రోత్సహించి సహాయపడినవారిపైనను, 'ప్రివెన్షన్ ఆఫ్ డెడికేషన్' అక్షరింద ఛార్జి నామ పట్టుకొనుటకు మేజస్ట్రేటుగారివద్ద ఆంధ్రరాష్ట్ర నాయకుడు సంఘాధ్యక్షుడు దుర్గిరాల సింగరావుగారు ఛార్జి బాధలు చేసిరి. (పి. వి.)

వెంకటగిరి తాలూకా

వెంకటగిరి, మే 2: ఈ తాలూకాలో యీ సంవత్సరము కొనగటిపూజ్యపై పంటలు లేనందున ప్రజలు తింటికి అల్లాడుచున్నారు. స్థానికాధికారులు పస్లయి చేయుదుందుభాన్యము వారమునకు మాదు దినములగూడా కాలేదు. యిచ్చేటవునులో వాగ్దులవారికిగాను, తాలూకాలో గ్రూపులు పద్ధతిప్రకారమున్ను, అనగా రేషన్ పద్ధతియేనా అనుసరింతి, ధాన్యము సప్లయిచేయుచున్నారు. అదిఅయినను వారమునకు సరిపోవునట్లు యివ్వడము లేదు. (స్వ. వి.)

వాయల్‌పాడు తాలూకా స్థితిగతులు

కలికిరి, మే 1: వాయల్‌పాడు తాలూకాలో ఈవల్సరం, వర్షాభావముచే పంటలులేవు. ఆహారధాన్యాదుల ధరలు విపరీతముగ పెరిగినవి. ధాన్యాదులుదొరకుట చాల దుర్ఘటముగనున్నది. ప్రజలు తింటికిలేక నానావిధ బాధలుపడుచున్నారు. కలికిరి గ్రామంలో చౌకధరల డిపోను స్థాపించవలెనని అనేకమారులు మహాజర్లు పంపినను అధికారులు దొంతమాత్రము శ్రద్ధతీసుకొనుటలేదు. అని వి. రోండా నాహెబ్‌గారి నాయకత్వమున ఒక రాయబార వర్గము తమ్మ ఇచ్చటికివచ్చిన ఎం. ఆనందశేయనంగారికి ఒక విన్నపము బాధులుచేసెను. బట్టలధరలు పెరిగినవనియు, కిరసనాయిల్ లేక చాలఇబ్బందులు పడుచున్నామనియు విన్నవించుకొనిరి. ఆయ్యంగారు తగుసహాయము చేసెదమనిరి.

సంగ్రహ వార్తలు

రాయలసీమ ఆయుర్వేద వైద్యులూ పద్ధ స్థాయిసంఘ సమావేశము శ్రీ సుబ్బారావు రావార్య రామచంద్రస్వామిగారి యధ్యక్షతలను ఏప్రిల్ 24, 25, 27 తేదీలలో బళ్ళారిలోజరిగెను. మూలికా గ్రాంథస్థ్యమునుగురించి యధ్యక్షులు ప్రసంగించిరి. వ సాయనిక చికిత్సమునుగురించి రామానుజ స్వామిగారు ప్రసంగించిరి. రాయలసీమ వైద్యకళాశాల విషయమై ప్రభుత్వమునుద్దేశించి రాయబారము పట్టుటకు ఒక ఉపసంఘమును నియమించిరి.

పట్టణ వార్తలు

జా॥ మత్తై

చెన్నపట్నం, మే 2: భారతప్రధాన్య పదవాదాధ్యక్షుడు వైద్యులు ఎటుల పని చేయుచున్నదో చూచుటకు నిన్నను ఘ్రాసు వచ్చెను. నిన్న సాయంత్రం మద్రాసు మంత్రులతో ఆహారపదార్థాల రవాణా విషయము, మద్రాసు హార్బరు పెద్దదిగా చేయుటంగతి చర్చించిరి. నేడు పార్టుట్రస్టు యధికారులతో గూడా ప్రస్తావించిరి.

కార్మికుల సభ

గా॥ డా॥ జాను మత్తయ్‌గారు, ఇండియా ప్రభుత్వం వైద్యశాఖ మంత్రులు 4 వ తేదీ సాయంకాలం 5-30 గంటలకు పెరంబూరులో లయోనికి సహాసనందు కార్మికులసభయం దుపన్యసింతురు. సి. పద్మనాభనుగారు అధ్యక్షత వహింతురు.

హార్బరు విస్తరణ

డా॥ మత్తయ్‌గారు, ఇండియా ప్రభుత్వమంత్రి ఆదివారం ఉదయం మద్రాసు పోర్టుట్రస్టు కార్యాలయం, హార్బరు చూచి, హార్బరుని కుపయుక్తపరచు విస్తరింపజేయుస్కీము చర్చించిరి.

మద్రాసు ప్రధాని

శ్రీ టి. టి. రామస్వామిరెడ్డిగారు ఆదివారంనాడు విమానంపై ఢిల్లీనుండి మద్రాసువచ్చిరి.

కిరోసిన్ రేషన్

చెన్నపట్నం, మే 2: ఎలక్ట్రిసిటీలేని ఇళ్ళవారికి నెలకు 2½ సీసాలు (మొదటి పక్షం ఒక సీసా, రెండవ పక్షంలో 1½ సీసాలు)కిరోసిన్ ఇవ్వబడును. నుకి నెలకు, మరాణములకు మొదటిపక్షంలో 1 సీసా, రెండవ పక్షములో ½ సీసా ఇవ్వబడును. ఎలెక్ట్రిసిటీ ఉన్న ఇండ్లకు నెలకు ఒక సీసా మాత్రమే యిచ్చెదరు.

వస్త్రం రవాణా

ఏప్రిలు 27 వ తేదీనుండి చేనేత నూలు వస్త్రాలు, కుట్టిపడుగులు అన్నరాష్ట్రం నుండి బయటకు గూడ ఎట్టి యనుమతి పత్రము యివ్వరాదనీ ఎగుమతి చేసుకోవచ్చని మద్రాసు టెక్స్‌టైలు కమిషనరు గారు ప్రకటించిరి.

నిల్లగు వస్త్రాలుగానిదుస్తులుగాని, మిల్లు వస్త్రాలుదుస్తులుగాని రోడ్డుపైని చతురపై చన్నరాష్ట్రంలో ఒకచోటునుండి యింకోచోటికి పంపినచో యనుమతి యక్కరలేదు. రైలుపై రాష్ట్రంలోగాని పలుపల ఫలగాని పంపదలచినచో యనుమతి యుండాలి. ఇతర రాష్ట్రాలకు ఏ మార్గాన పంపినా నిల్లగు, మిల్లువస్త్రాలకు యనుమతి నుండుగా పొందాలి. ఆ యనుమతిపత్రం గుడుము గైకొనకుండ బహుంగబడును.

ఎన్. కృష్ణమూర్తిరావుగారు, రిజిస్ట్రార్ జోర్డ్ యనిస్టెంటు కార్యదర్శిగ (లాండు రిజిస్ట్రేషన్) నియమింపబడిరి.

మదరాసు ధరలు

మదరాసు, మే 3:

వేరుసెనగ: (152 పౌ 1-కి ఏక్సు పోస్టా గిడ్డంగులు) మెషీన్ (సెల్ఫుటాప్సు తోసహా) బస్తాకు రు. 143-0-0 144-0-0

ఆముదం బ్రాకుదెలిరికి ఎక్సుపెల్లర్ పక్ ఇంగ్లీషుకాంత్రా 500 పౌనులు గలది మొదటిరకం రు. 350-0-0 353-0-0

కొబ్బరికాయనూనె (39 పౌను గల పెట్టె) రు. 24-3-9

బంగారు—పండి నేటి మధ్యాహ్నం 1 గంటకు మారకం 1-కి ఎడ్వర్డు బొమ్మ సెల్ఫుటాప్సుతో పవర్ రు 75-0-0 పెట్టా బంగారు తులం 117-4-0 నూనెబంగారు 115-8-0. కీమవండి తులం 109-8 (రెడి) 177-0-0 తులం పండి 1-1 1-13-0.

పంచదార

2 అందరు "అదనగర్" రు. 107-4-9
2 అందరు "వ్రయ్యాగ" రు. 105-8-9

(ESTD: 1907)



అనుమతి పొందిన మూలధనము	....	....	రు 1,00,00,000
చందావేయబడిన మూలధనము	....	....	రు 72,00,000
వీలువబడి, చెల్లింపబడిన మూలధనము....		....	రు 53,00,000
రిజర్వు ఫండు	....	....	రు 62,00,000

ఈ హెడ్డాఫీసులోను, దక్షిణ ఇండియాలో గల యీ బ్యాంకుయొక్క బ్రాంచీలలోను, మూడుసెంటులు నాల్గుగుమాసములవరకు రు 10,000/- అంతకు పైమొత్తములకు దిగువ వడ్డీరేట్ల ప్రకారము సీజన్ డిపాజిట్లు తీసుకొనబడును:-

3 నెలలకు సాలుకు 2¼% | 4 నెలలకు సాలుకు 2½%

ఈ విధముగా తీసుకోబడిన డిపాజిట్లు 30 సెప్టెంబరు 48 తర్వాత నిలవయుండనీయబడవు.

(బోర్డువారి అనుమతిని)
ఎన్. గోపాలయ్యర్, సెక్రటరీ.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్,
హెడ్డాఫీసు: మదరాసు

ఔషధాల నవయుగోదయం!


ASPRO
MADE IN ENGLAND
ASPRO
ASPRO
ASPRO

NO. 4 OF A SERIES

ఒక ఉద్యమమునకు స్మారక చిహ్నము

"బ్రిటిషు సరుకులు బహిష్కరించండి." "విదేశీయులను బహిష్కరించండి." "భారత దేశపు స్వాతంత్ర్యమును కాపాడండి." "భారతీయులై ఉండండి." "భారత జాతీయత ప్రోద్బలం చండి." ఈ నినాదాలు 1921 ప్రాంతంలో ఆసేతుహిమాచలమైన యుద్యమ రంగంలోపల ప్రజ్వలించి నిమ్నులుమొత్తి జీవితంలో అన్ని వ్యక్తులలోనూ గనబడుగా కూడుతున్నవి. దేశభక్తులను, త్రీలను, శిశువులను పల్లెలను ఒకే విధముగ ఉంకింపజేసినవి. దాని జ్వాలలలో గాలంగా నాయకొని వారి కార్యక్రమాలను దేనినవి. తర్వాత అరిగుగా నున్న స్వాతంత్ర్యపోరాటమును ఒక నూతన వ్యవస్థ, నూతన చైతన్యము, నూతన కళకళ వుగ్గొనిచేయుచున్నవి.

ఈ గొప్ప స్ఫురణే ఉద్యమ ప్రభావమును గురించిన దేశీయ పత్రం గు వ్యాపార ప్రముఖులలో కి. శే. సేఠ్ నారాయణ్ దాస్ జోగాలాల్ కరు. దేశీయ పొగాకు పరిశ్రమను గూర్చి అవకాశము లాలోచించు ఆకర్షించగా ఆ సూర్య పరిశ్రమను 1930 లో గోల్డెన్ టొబాకోకంపెనిని స్థాపించెను.

GTC GOLDEN TOBACCO COMPANY

ఈ పరిశ్రమలో భారతదేశమందలి దేశీయ సంస్థ అన్నిటిలోను పెద్దది.

GT 144 Greens' Advtg.



భమిడిపాటి కామేశ్వరరావు రచనలు

11 సంపుటాలు సిద్ధముగా ఉన్నవి. ఒక్కొక్కటి ఒక్కొక్క రూపాయి ఇంకా ఇతరులవి నవలలు నాటకాలు కథలు పుస్తకాలు చాలా ఉన్నవి. అన్ని బుక్ షాపులలోదొరుకును. రిజిస్టర్డ్ ప్రైస్ కరెంట్ ప్రెస్ రాజమండ్రి.

మూలవ్యాధి

"జిల్ బర్టు పైల్ గాన్" అన్నిరకముల మూలవ్యాధికి, రక్తస్రావముతో గాని లేకుండ గాని, ఎంతకాలమునుండి యున్నదైనా, ఆరంభదశలోనైనా, లోపలిది గాని బైటిది గాని, ఎటువంటిస్థితిలోనున్నను దానికి శాశ్వత చికిత్స యని సర్వదా అంగీకరింపబడిన అత్యద్భుతమైనమందు. దీనిని లోపలికి సేవించవలెను. ఒక్కమోతాదే యింద్రజాలం వలె పనిచేయును. అది అన్నివిధముల నొప్పులను, దురదను, మంటను, చురుకును, చీము, నెత్తురు కారుట వెంటనే ఆపును. దీనిని మూడురోజులు వాడినంతనే ఎంత కఠినమైన మూలవ్యాధి, భగందరమునైనను కుదుర్చును. అమోఘమైన ఈ "జిల్ బర్టు పైల్ గాన్" చికిత్సను వెంటనే ప్రారంభించి ఈ దుష్టవ్యాధినుండి శాశ్వతంగా విముక్తిచెందుము. వేనకవేలమంది వాడి గుణమును పొందియున్నారు. ఈ మందు తప్పక పనిచేయును. ఖరీదు రు 10/- లు. పోస్టేజి 12 అణాలు. పెద్ద కమిస్టులందరివద్దను దొరకును.

ఏజెంట్లు : అప్పా అండ్ కో., 286, సైనాబజారు రోడు, మదరాసు.

అకస్మాత్తుగా వచ్చిన, సుఖానుభవము, పేరొందిన హిమాని ప్రాడక్టులను క్రమముతప్పకుండ వాడుచున్న ఫలితము.

☆ హిమాని
స్నో & గ్లిసరైను సబ్బు
నవన అందమును పెంపుచేయును
హిమాని పౌడర్ & కలకత్తా
మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ఎం. కే. ఏ. అండ్ కంపెనీ, 23, సైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T. Madras.

నేత మిల్లులలో కార్మికుల దుర్భరస్థితి

ప్రభుత్వమునకు కామరాజ నాడార్ హెచ్చరిక

కోయంబత్తూరు, మే 2: తమిళనాడు కాంగ్రెసుకమిటీ యధ్యక్షుడు శ్రీ. కామరాజనాడార్ గారు ఈక్రింది ప్రకటన చేసిరి.

"నేను ఒక్కసారున్న రెండురోజుల క్రితం మిల్లు పనివారలపేరులను నేనుకనిపించుకొన్నాను. వారు తక్కువైనపని ఒత్తిడి గాలి ఎక్కువగా నన్నవనియు, తాము చూచాని నిధిలేకున్నామనియు నాకు తెలిపిరి. వారు వారిబాధను యదార్థమని తోచినది. నేమ్మె యసంతృప్తిగము పనిలోక్షేపన పనివారు రెండు మూడు రోజులు పనిచేసి పని నుద్యోగమై తిరిగి మానివేయుచున్నారు.

మిల్లు యజమానుల సంఘాధ్యక్షుడు, నేను నిన్న కలిసినాని పని ఒత్తిడిని కొంత తగ్గించవలసినదని కోరగా తాము చేయలేమని యనెను జవాబిచ్చెను. పాట్టగడపక తిరిగి పనిలోచేరినవారు బాయని జాబితాలో నుంచి గౌరవించుట యన్యాయము. దీనికి కులు పనివారలు వారు మీరాసించినదని కూడ నేను విన్నాను. ఈ హింసలవలన, నేమ్మె మూడువేలమంది గా సాగుటచలన తంతికి గమనని కార్మికులు తిరిగి పనిలో చేరిరి. పరిస్థితులిట్లేయున్నచో మరల యాజమానులకు, కార్మికులకు వివాదము లేర్పడి. ఉత్పత్తి కాటంకము కలుగక తప్పదు.

కనుక ప్రభుత్వమిప్పుడు కలుగజేసికొని నేమ్మె యసంతరం ఎక్కువైన పనిఒత్తిడిని తగ్గింపవలసినదని కోరుచున్నారు. యట్లు చేయుటకు కీలున్నదని, ప్రభుత్వము తలచినచో యట్లుచేయగలదని నాకు నమ్మకమున్నది. యసలు నేమ్మెయసంతరపు పనిమరతులను ప్రతిపాదించినది ప్రభుత్వమే గదా,

నేమ్మె చీర్ కాలము జరిగినను, కార్మికులు సుఖశాంతిని, శాంతిమును, ప్రదర్శించినందులకు వారెంతయు ప్రశంసాపాత్రులు."

స్నేహభావం అవరచుకోవాలి

మదరాసు, మే 2: శ్రీ ఎ. యస్. ఐయంగారు, ఇండియా ప్రచురణ శాఖ ప్రధానోద్యోగి, నిన్న సాయంకాలం వ. ఇ. పత్రికాలేఖకులతో సంఘమునందు తమ ముప్పు చేంద్ల పత్రికా ప్రతినిధి యనుచు వారు సూన్నీ చీర్పంగా ఉపన్యసించిరి. పత్రికా రచనయందు వాక్శిక్షాత్యులు నుంచి కేరు పడినవారే గాని, వారిలో నొక లోపం గలదు. పత్రికాప్రతినిధిగా పని చేయుచున్న నోటబుక్కు పెన్సిలు పట్టుకొని తూలా తప్పకుండా రిపోర్టులు వ్రాయగం మాత్రం నాలదు. పెద్దవారితో గ్రాత్తవారితో పరిచయం స్నేహం అలవరచుకొని యందుకై యాపనకయితే కొంత డబ్బు ఖర్చు పెట్టయినా, వార్తలు సహజాన్వేషణ తెలుసుకొనుట గల్గి యుండాలి. ఈ విషయంలో వాక్శిక్షాత్యులు ఉత్తరాదివారి కన్న కొమ్మసగుణం కలిగినట్లుగా తిలగనం వేచ్చుకోవలసియుండును. పత్రికారచనకు బాహ్యశక్తి ముఖ్యం. దురుపదేశం, ఎదుటి వాడిసగుణం తెలుసుకోవడం, ఏ వార్త ఎట్లు ప్రతిఫలించునో తెలిసియుండుట చాల యవసరం. యిని చెప్పి యయ్యంగారు రమకు సురేంద్రనాథు ఛెట్జీ, చింతామణి, నల్ శామ్యూలు హోరు మున్నగువారం దరితో కల సహచయంగూర్చి, జరిగిన యుదంతాలగూర్చి ముచ్చటించిరి. ఇంకా ఎన్నో విషయాలు కాన్ఫరెన్సు పుస్తకం రాయదలచితినని సూచించిరి. కె. పి. విశ్వనాథయ్యగారు సభ కధ్యక్షత వహించిరి.

గ్రంథాలయ వేసవిపాఠశాల ప్రారంభోత్సవము

పటమటలంక, మే 1: ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమువారును, రాష్ట్రకాంగ్రెసుసంఘ పరియోజన విద్యాప్రచార సంఘమువారును కలిసి నడుపుతున్న గ్రంథాలయ వేసవిపాఠశాల ప్రారంభోత్సవము నిన్న గరికపర్రు గ్రామములో శ్రీ గాలిచెట్ల హరిశర్వోత్తమరావుగారి యధ్యక్షతను జరిగెను. శ్రీ పాతూరి నాగభూషణముగారు విద్యార్థులకు యధ్యక్షుల పరిచయము చేసిరి. శ్రీ బండి నాగేశ్వరరావుగారు ఈ పాఠశాల ప్రారంభించుటకు జరిగిన కార్యక్రమము ఇతర వివరాలు చెప్పిరి. శ్రీ చేపూరి రామమూర్తిగారు పాఠశాలను రేపు గ్రామానికి ఆహ్వానించినచో తప్పకుండా యంగీకరించిన ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమువారికి కృతజ్ఞతలెలిపిరి. ఈ పాఠశాలయందు విద్యార్థులు గ్రామస్థులు ప్రయోజనాన్ని పొందు దేశభక్తాగ్రాయికి తోడ్పడగలరని విశ్వసిస్తున్నామని పల్కిరి.

తిరువాలి యధ్యక్షులవారు మాట్లాడుచు ఈ గ్రంథాలయ శిక్షణను ఇంతటకు ప్రభుత్వము సర్దించకపోయినప్పటికి ఇప్పుడిప్పుడు యట్టియవకాశము కలుగబోతున్నదని, ముందుముందు దీని ప్రాముఖ్యత మరింతచ్చగలదని ఇచ్చట కేవలము గ్రంథాలయ శిక్షణగాకుండ పరియోజన విద్యా ప్రచార పద్ధతులు యితర ప్రాదేశిక విషయాలు తెలుపబడునని, నిరాడంబర కార్యక్రమములో యత్యంత ప్రధానమైనవను కరియోజనవిద్యా ప్రచారము ద్వారా చేశాధ్యక్షత యానికి చాటుపడవలెనని కోరిరి. కార్యదర్శిగారి యభినందనాలతో సభముగిసినది.

ఉత్తర సర్కారులు, రాయలసీమ జిల్లాలనుండి రాష్ట్రేతర ఆంధ్రప్రాంతములనుండి విద్యార్థులు శిక్షణనిమిత్తము వచ్చియుండిరి. (పి. వి.)

కమ్యూనిస్టుల అరెస్టులు

అవనిగడ్డ, ఏప్రిల్ 30: ఈనెల 25 న కమ్యూనిస్టులు కోడూరుపశ్చిమ ఉప్పాలెం గ్రామముపై దాడిచేసి 6 గురిని కర్రలతోను బరిసెలతోను కొట్టిరి. ఆకందన్నయిన మలబారు స్పెషల్ పోలీసు, రిజర్వు ఆ పరిసర గ్రామములను చుట్టజెట్టి నేడు షుమారు 25 మంది పురుషులను, 5 గురు స్త్రీలను ఎరెస్టుచేసి తీసికునిరచ్చి స్థానిక సబ్ జయిలుపంపుచుంచిరి. ఇంకా గ్రామములలో సోదాచేయుచున్నారు. (స్వ. వి.)

కాంగ్రెసు సేవాదళ శిక్షణ కేంద్రం

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 29: కాంగ్రెసు సేవాదళ శిక్షణ కేంద్రం ఈపూర్వోత్తరమున ఏర్పాటుచేయు ఉద్దేశమున్నది. నేడు శ్రీ బి. హనుమంతరావుగారు స్థానిక కాంగ్రెసు ప్రముఖులు పలుస్థలములను పరిశీలించిరి. (స్వ. వి.)

కడపజిల్లా రాజకీయ మహాసభ

సుద్దపూరు, మే 1: ఈనెల 15, 16, 17 తారీకులలో ఇచ్చట జరుగనున్న కడపజిల్లా రాజకీయ మహాసభ కార్యకలాపములను నిర్వర్తించుటకై జమ్మలమడుగు తాలూకా కాంగ్రెసు కార్యాలయమును ఇచ్చటకు మార్చబడినది. ఉత్తర ప్రత్యుత్తరములు జరుపువారు ఈ మార్పును గమనించవలెనని, ఆహ్వాన సంఘ కార్యాలయము గూడా సుద్దపూరుకు మార్చబడినదని ఆహ్వాన సంఘమువారు తెలుపుచున్నారు.

రాజస్థాన్‌లో ప్రజా పరిపాలనాశకం

మణిక్‌లాల్ వర్మ ప్రధానామాత్యపదవి

ఉదయపూర్, మే 1: భారతదేశమందలి సంస్థానకూటములలోకెల్ల పెద్దదైనదగు రాజస్థాన్ కూటమి నేడు మణిక్‌లాల్ వర్మగారి యధ్యక్షతను ప్రజాప్రతినిధుల పరిపాలన క్రిందకు వచ్చినది. మణిక్‌లాల్ వర్మగారు ప్రధానామాత్యులుగా నియమింపబడుచున్నారని సంకిత్ జనసూర్లాల్ నెహ్రూ ఏప్రిల్ 18 వ తేదీన కూటమి ప్రారంభంలో లేనపుడు జరిపిన ప్రసంగే ప్రకటితమయ్యెను.

ప్రజాపరిపాలనాశకోదయమునకు సూచనకముగా సంస్థానకూటమి రాజప్రముఖుడైన ఉదయపూర్ మహారాణా నేడు ప్రభుత్వ కార్యాలయముపై ఇండియన్ యూనియన్ పతాకను ఎగురవేసెను.

ఇంతవరకూ ఉదయపూర్ దివానుగా పనిచేసిన సర్ ఎస్. వి. రామమూర్తిగారు ఇకమీదట రాజప్రముఖునికి సలహాదారుగా పనిచేయుచున్నారు; రామమూర్తిగారు సలహాదారుగా నియమింపబడిన విషయమూ, మంత్రి పదవుల పంపకముల వివరములూ నిన్నటే ప్రకటితమైనవి.

రాజాస్థాన్ కూటమిలో మొత్తము 10 సంస్థానములున్నవి. వీటి జనాభా 42 లక్షలు. సాలిన్నా ఆదాయము 8 కోట్లకు పైచిల్కు ఉండును.

ఇండియన్ యూనియన్ పతాకను ఎగురవేయుచూ, ఉదయపూర్ మహారాణాగారు తాము తమప్రజలూ భారతదేశమును ఇతోధికముగా సమైక్యపరచి బలీయమొనర్చుటకు కృషిచేతుమని శపథము కావించిరి.

ఇండియన్ యూనియను జీవనము మన పూర్వ ఔన్నత్యమునకు స్మృతిచిహ్నంగా వున్నదనియూ త్రివర్ణములతోడనూ యశోకచక్రముతోనూ విరాజిల్లు ఈ మన పతాక ప్రాచీన భారతదేశపు అంతరజీవితానికి సర్వవిధములను యనురూపమైన సంకేతమనీ వాక్రుచ్చిరి.

"నేడు భారతదేశములోపల్క జీవిత ప్రవాహము లన్నివిధములయిన రాజకీయ సరిహద్దులను ప్రతిబంధకములను యతిక్రమించి పొంగిపొరలి పోవుచున్నది. యధాంపి భరతవర్షమను సుహాస్వప్నము కనుల ఎదుట నెరవేరుగనుట లున్నది."

రాజప్రముఖుని ఉపన్యాసమునకు పూర్వము, మంత్రులు ప్రభుత్వకార్యాలయమునకు ఊరేగింపుగానల్గి యచట తమ తమ పదవులను యధ్యగించుకొనిరి. ఈ సంరంభములో ప్రధానమంత్రి మణిక్‌లాల్ వర్మగారు ఉపన్యసించుచూ నిరంకుశ పరిపాలనా బంధనములు విచ్ఛేదమై ప్రజాప్రభుత్వము నేడు ప్రభవమవ్యాయముగా సార్థకము కలిగించినదనియూ, నిరక్షరాస్యత, దారిద్ర్యమును దైన్యమును రూపుమాపుటకు తమ ప్రభుత్వము కంకణము కట్టుకొన్నదనీ చెప్పిరి. జీవితప్రమాణములను యభివృద్ధిచేసి ప్రజలకు హృదయపూర్వకముగా సేవచేయుటయే తమ లక్ష్యమని ప్రకటించిరి.

తెలుపబడునని, నిరాడంబర కార్యక్రమములో యత్యంత ప్రధానమైనవను కరియోజనవిద్యా ప్రచారము ద్వారా చేశాధ్యక్షత యానికి చాటుపడవలెనని కోరిరి. కార్యదర్శిగారి యభినందనాలతో సభముగిసినది.

ఉత్తర సర్కారులు, రాయలసీమ జిల్లాలనుండి రాష్ట్రేతర ఆంధ్రప్రాంతములనుండి విద్యార్థులు శిక్షణనిమిత్తము వచ్చియుండిరి. (పి. వి.)

కమ్యూనిస్టుల అరెస్టులు

అవనిగడ్డ, ఏప్రిల్ 30: ఈనెల 25 న కమ్యూనిస్టులు కోడూరుపశ్చిమ ఉప్పాలెం గ్రామముపై దాడిచేసి 6 గురిని కర్రలతోను బరిసెలతోను కొట్టిరి. ఆకందన్నయిన మలబారు స్పెషల్ పోలీసు, రిజర్వు ఆ పరిసర గ్రామములను చుట్టజెట్టి నేడు షుమారు 25 మంది పురుషులను, 5 గురు స్త్రీలను ఎరెస్టుచేసి తీసికునిరచ్చి స్థానిక సబ్ జయిలుపంపుచుంచిరి. ఇంకా గ్రామములలో సోదాచేయుచున్నారు. (స్వ. వి.)

కాంగ్రెసు సేవాదళ శిక్షణ కేంద్రం

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 29: కాంగ్రెసు సేవాదళ శిక్షణ కేంద్రం ఈపూర్వోత్తరమున ఏర్పాటుచేయు ఉద్దేశమున్నది. నేడు శ్రీ బి. హనుమంతరావుగారు స్థానిక కాంగ్రెసు ప్రముఖులు పలుస్థలములను పరిశీలించిరి. (స్వ. వి.)

కడపజిల్లా రాజకీయ మహాసభ

సుద్దపూరు, మే 1: ఈనెల 15, 16, 17 తారీకులలో ఇచ్చట జరుగనున్న కడపజిల్లా రాజకీయ మహాసభ కార్యకలాపములను నిర్వర్తించుటకై జమ్మలమడుగు తాలూకా కాంగ్రెసు కార్యాలయమును ఇచ్చటకు మార్చబడినది. ఉత్తర ప్రత్యుత్తరములు జరుపువారు ఈ మార్పును గమనించవలెనని, ఆహ్వాన సంఘ కార్యాలయము గూడా సుద్దపూరుకు మార్చబడినదని ఆహ్వాన సంఘమువారు తెలుపుచున్నారు.

కాంగ్రెసులో చేరుటకు బొంబాయి రాష్ట్ర ముస్లింల నిర్ణయం

బొంబాయి రాష్ట్రమునకు చెందిన యధ్యుదయ దృక్పథముగల ముస్లింలందరూ తమ రాజకీయ సాఫల్యము కొరకు భారతజాతీయ కాంగ్రెసులోనూ, సాంస్కృతిక మత విషయకమైన యభివృద్ధికొరకు జమైత్ ఉల్ ఉలేమాలోనూ చేరవలసినదని నిశ్చయించిరి. మౌలానా అబ్దుల్ కలాం ఆజాదుగారి యధ్యక్షతన నేడిక్కడ జరిగిన ముస్లిం నాయకుల సమావేశమందు ఈ నిర్ణయము కావింపబడెను. మొత్తం బొంబాయి రాష్ట్రములోగల జిల్లా ముస్లింలీగు కమిటీలు ఇప్పటికిలోనూ ఇప్పటికప్పుడే 12 రద్దుచేయబడినవనీ, ఈ సంఘముల సభ్యులు కొత్త రాజకీయ పక్షములలో చేరుటకు ఆతురపడుచున్నారనీ తెలియుచున్నది.

నేడు బొంబాయిలో జరిగిన ముస్లిం నాయకుల సమావేశమందు, గాంధీమహాత్ముని నిర్యాణమునకు సంతాపము వెలిబుచ్చుచూ ఒక తీర్మానము చేయబడెను. ఏ ఆశయముల సాధించుటకై గాంధీమహాత్ముడు తన ప్రాణములను ధారపోసెనో ఆ ఆశయములను నెరవేర్చుటకు సభికులు బద్ధకంకణులైరి. ఇటీవల మద్రాసులో ముస్లింలీగు కార్యవర్గం వారు కావించిన నిర్ణయములను ఖండించుచూ, ముస్లింలందరూ కాంగ్రెసులో ఒక్కుమ్మడిగా చేరిపోవలెననియూ ప్రధానమంత్రి నెహ్రూ ఆధ్వర్యాన దేశక్షేమముకొరకై పనిచేయుచున్న యధ్యుదయ ప్రజాస్వామ్య శక్తులను బలపరచవలసిన దనియూ సమావేశము మరొక తీర్మానములో విజ్ఞప్తి చేసెను. యధ్యుదయ దృక్పథముగల ముస్లిములందరూ మత సాంస్కృతి విద్యాపరమైన యభివృద్ధికై జమైత్ ఉల్ ఉలేమాలో చేరవలెనని కూడా వారు ఉద్బోధించిరి.

ఉభయ యధినివేశములలో యల్పసంఖ్యాకులైన్నప్పటికి, ప్రాణములకును, సంస్కృతి, మతములను రక్షించవలసినదని ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వములకు విజ్ఞప్తిచేయుచు మరొక తీర్మానము కావింపబడెను. శరణార్థులు ఎరుకదేశములకు వారు తిరిగి వెళ్ళి ఉభయ యధినివేశములలోనూ యశాంతిని సమయింప జేయుటకు తోడ్పడుదురని కూడా వారు కోరిరి.

ఉర్దూ బోధనకు విభజనను రెంటినీఉంచవలెనన్న మతముతో హింయస్తానీని రాష్ట్రభాషగా నిర్ణయించవలెనని రాజ్యాంగ పరిషత్తుకు విజ్ఞప్తిచేయుచూ వేరొక తీర్మానము కావించిరి. గతించిన 20 సంవత్సరములుగా కాంగ్రెసు రాష్ట్రభాష విషయములో ఈ సిద్ధాంతమునే బలపరచుచూ వచ్చుచున్నదనియూ, హిందూ ముస్లిం ఐక్యమునకూ భారతజాతీయతకూ భాషాస్వరూపమే చిహ్నమనియూ వారు ఆ తీర్మానములో విన్నవించుకొనిరి.

జునాఘడ్ భవిష్యత్తు సుస్థిరం

రాజకోట, మే 1: జునాఘడ్ భవిష్యత్తును గురించిగాని, సౌరాష్ట్రంలో ఆ సంస్థానం చేరికను గురించిగాని ఎవరికీ సందేహం అవసరంలేదనీ, ప్రజాభీష్టమే చివరకు నెరవేరి తీరవలసిందేనని పశ్చిమ భారత సంస్థానాల కమిషనర్ యస్. యం. బూచ్ నేడు పత్రికాప్రతినిధులతో ముచ్చటిస్తూ వెల్పారు.

భద్రతామండలిలో చర్చకు భారత ప్రభుత్వ ప్రతినిధివర్గంతో కలిసి బూచ్ వెళ్లి అక్కడ చర్చలో పాల్గొని తిరిగి వచ్చారు.

నిమిషానికి వెయ్యి తూటాలు కాల్చే మరతుపాకి

మెసాచూసెట్స్ (అమెరికా), మే 1: నిమిషానికి వెయ్యి తూటాలు కాల్చగలవి, ఫైటర్ విమానాలలో ఉపయోగించతగినవి కొత్త మరతుపాకులు యునైటెడ్ స్టేట్సు ఆర్మీ యధికారంగా తయారుకొనున్నాయని కల్నల్ మారిస్ బారెల్ నేడు ప్రకటించారు. ఇకనుంచి యునైటెడ్ స్టేట్సులో తయారయ్యే మరతుపాకులన్నీ నాలుగంట 80 వంతులు ఈరకమే తయారు కాగలవు.

పోషలిస్టుపార్టీనుండి డా॥ షరీఫ్ వెలి

జోగ్జకార్తా, మే 1: ఇండోనీషియా రిపబ్లికన్ మాజీ ప్రధాని, ప్రస్తుత రిపబ్లికన్ ప్రభుత్వ సలహాదారు ఐన డా॥ షరీఫ్‌ను రిపబ్లికన్ సోషలిస్టుపార్టీ వెలివేసింది. కొందరు సభ్యులు రిపబ్లికన్ సోషలిస్టు పార్టీని విచ్ఛిన్నపరచుటకు యత్నించగా డా॥ షరీఫ్ వారిని అటంకపరచలేదని పార్టీ నేరం మోపింది.

డా॥ షరీఫ్ మరికొంతమంది సోషలిస్టులతో కలిసి కొన్నిమాసాల క్రింద క్రొత్త సోషలిస్టుపార్టీని స్థాపించారు.

'ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడరాదు'

ఒంగోలులో వెంకట్రావు, సీతారామరెడ్డిగార్ల ఉద్బోధ

ఒంగోలు, మే 1: ఇచ్చట జరుగనున్న పశుప్రదర్శనారంభ పూర్తియైన సందర్భమున నిన్న బహిరంగ సభ జరిగెను. రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు యధ్యక్షత వహించిరి. పశ్రీశుల మంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు బహుమతులార్పించిరి.

శ్రీ ధారా గోపాలకృష్ణయ్యగారు పురపాలకసంఘం తరఫున మంత్రులకు, యధికారులకు సన్మానపత్రములు సమర్పించిరి.

వెంకటరావుగారు, మొదట ఉపన్యసించుచు ఇట్లనిరి:

ప్రభుత్వానికి ప్రజలిచ్చు పన్నులే ఆధారం. యిప్పుడు వచ్చేఆదాయం హైదరాబాదు, కాశ్మీర్ యుద్ధాలకు కొన్నిరోజులైనా సరిపోదు. ప్రజలకు ఆదాయ సరుపాయములు ఎక్కువచేసి, పన్నులు ఎక్కువ చేసిన సంతోషంగా యిస్తారు. పూర్తిగా, వ్యవసాయం మీద ఆధారపడకుండా పారిశ్రామికంగా కూడ ప్రజలు యభివృద్ధి కైదెంపాలి. గాంధి మహాత్ముడు యంత్రాలకు వ్యతిరేకిగాడు. మానవుడు యంత్రాలకు స్వాధీనంగాకుండా ఉండాలనేదే ఆయన వుద్దేశ్యం. గ్రామవృత్తులు, చేనేత వృత్తులువృద్ధిపరచు కోవాలి.

ఆంధ్ర రాష్ట్రం యచిరకాలంలోనే వస్తుంది. ఆంధ్రరాష్ట్రం రాగానే, ఆదాయాన్ని బట్టి జిల్లాల మార్పు జరగవలసి యుంటుంది. అప్పుడు 'ఒంగోలు' జిల్లా కావటం, అద్దంకి తాలూకా అయ్యే విషయం ఆలోచిస్తాము.

పశుప్రదర్శనంగురించి మాట్లాడుచూ, ఒంగోలు పశుజాతి ప్రపంచఖ్యాతి కెందినది. యీ జాతిని నిలబెట్టి, సంరక్షించవలసిన బాధ్యత రైతులపై ముఖ్యంగా ఉంది. యిటువంటి జాతిని సంరక్షించుచున్నందుకు, మీకు ఆంధ్రదేశం తర్ఫున భారందేశంతర్ఫునా వందనము లర్పిస్తున్నాను యనిరి.

సీతారామరెడ్డిగారి ఉపన్యాసం

తర్వాత శ్రీ సీతారామరెడ్డిగారిట్లుపన్యసించిరి. ప్రజలు హీనస్థితిలో దరిద్రం యనుభవిస్తూంటే, ఏ ప్రభుత్వము సహించదు. యీ ప్రాంతంలో 'పశుపోషణశాల' స్థాపించి, పారిశ్రామికంగాకూడ యభివృద్ధికి తీసుకొని రావలెను. 'పశుపోషణ' యనకాశములున్నప్పటికి చేసుకొనలేక గొల్లభామ దబ్బాలనీదను, వనస్పతిమీదను ఆధారపడటం శోచనీయం. మా రాయలసీమలో ప్రజలు కష్టపడి జీవిస్తారు కాబట్టి, కష్టపడే ప్రజలను చూస్తే నాకు సంతోషం. ఒంగోలుకూడ మెట్టప్రదేశమై ప్రజలు కష్టపడి జీవనం చేయవలసియుంటుంది. పారిశ్రామికంగా యీ ప్రదేశాన్ని యభివృద్ధి జెందించుటకే ప్రయత్నంచేస్తాను.

సాలిటెక్నిక్, స్థాపన విషయం మా మద్రాసు ప్రస్తుతి పరిస్థితులలో, యనివీలు కాదనియు, దీనిమీద ఆశపెట్టుకోవద్దని తెల్పిరి.

సమ్మెట, పోలీసులోను, ప్రదర్శనములలోను గెలుపొందినవారికి సీతారామరెడ్డిగారు బహుమతులు పంచిపెట్టిరి.

కుస్తీ పోటీలో లాఠిచార్జి

మొన్నటిరోజు, కుస్తీ పోటీల సందర్భమున, టిక్కెట్టు కొన్ని యమ్మి, నిర్వాహకులు పోటీలు నిలుపుదల చేసినట్లు తెల్పుటవల్ల, ప్రజలలో యలజడి బయలుదేరి, కుర్చీలు, బెంచీలను ధ్వంసంచేసిరి. రిజర్వుపోలీసు వెంటనే వచ్చి, లాఠీచార్జి చేసి, పరిస్థితిని యదుపులోనికి తెచ్చిరి. రిజర్వు కాపలాతో మిగతా కార్యక్రమములు జరిగినవి. (స్వ. వి.)

ప. గోదావరికి నీటిసప్లయి

పశ్చిమ గోదావరిజిల్లాకు నీటి సప్లయి సరిగాలేక యనేకవేల యకరాల భూమిలోని సస్యం కొంతవరకు నాశనమై పోవుచున్నదనీ, కనీసం ఇప్పుడు ఒక తడి యయినా యిస్తే పంట బాగాపండి ఆహారలోపం వున్న జిల్లాలకు ఆహారం పంపవీలగునని యీ నీటిసరఫరా శాఖామంత్రి రెవెన్యూ శాఖా మంత్రిగార్లు తక్షణం కలుగజేసుకొని మేనెల మొదటి లేదీ నే పశ్చిమ గోదావరి జిల్లా కాలువలు మామూలు ప్రకారం కట్టివేయక, ఇంకొక ఆరు రోజులు గడువు పొంచి నీటి సప్లయి చేయించవలెనని పశ్చిమ గోదావరి రైతాంగము తరఫున శ్రీ ఉద్దరాజు సూరపరాజుగారు, కాట్ల వెంకటనరసింహరాజు, బి. పాపారావు, చింతలపాటి వరప్రసాదమూర్తి రాజుగార్లు, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఎమ్. ఎల్. ఎ. గారి నాయకత్వమున భక్తవత్సలం మంత్రిగారిద్దరు రామబాణము పట్టి తెల్పిరి. తగు ఏర్పాట్లు చేయుదుమని మంత్రిగారు తెలిపినట్లు తెలియుచున్నది.

కావలెను

ఆంధ్ర. దక్షమండలములం దంతట మంచి లాభకరమైన షరతులపై జిల్లా చీఫ్ ఏజంట్లు, ఇన్‌స్పెక్టర్లు కావలయును. అనుభవము వుండి మంచి ప్రాస్పెక్టస్‌ను గ్యారంటీ చేయగల వారే దరఖాస్తు చేయవలెను.

VASANT INSURANCE Co., Ltd.,
Venkatarangam Pillai Street,
Triplicane, Madras.

నోటీసు

కడప గవర్నమెంటు కాలేజి

కడపలో 1948–49 సంవత్సరమునకు, రాబోవు స్కూలు సెర (Academic year) నుండి ఒక గవర్నమెంటు సెకండ్ గ్రేడు కాలేజి తెరవబడును. ఇంటర్మీడియేటు 3-వ పార్టుక్రింద హిస్టరీ ఫిజియాలజీ, 2-వ పార్టుక్రింద మాతృభాషలుగా తెలుగు, ఉర్దు ప్రవేశపెట్టబడును. పూర్తి వివరములకు 1948-వ సం॥ మే 4, 11, 18 తేదీల హోర్టుసెట్ బార్డు గెజెటు పార్టు I-B పత్రికలు చూచుకొనవలెను.

కడప 29-4-48 } ఎస్. యం. ఇస్మాయిల్, డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసరు, కడప.

ఉబ్బసము

"చిత్రకోట్ ఆస్థమా బాబ్." ఉబ్బసమును ఒక్క మోతాదులో కుదుర్చును. 22-5-48 వర్తమానము తీసుకోవలెను. కాబట్టి ఇంగ్లీషులో వ్రాయుడు.

MAHATMA MAUNI BABA,
Ayurvedic Ashram, Chitrakot
Dist. Banda U. P.

శిరోజములు సుందరముగా నమరును.... శిరస్సునకు ప్రశాంతి కల్గును....

'వాసెలైన్' హెయిర్ టానిక్
స్త్రీలకు మరియు పురుషులకు

మదనకామేశ్వర తైలం

అతి మేహములు, నిద్రాక్షయ, నిస్సత్తువ, శీఘ్రస్కలనము, అతిమూత్రము మొదలగువారికి అందించి మందిలించుటకు వీర్యబలస్థంభనము కలిగించుటలో అద్భుతమైనది. 3 రత్తీల రాత్రి, 30 రుపాయల రత్తీ కొరకు ప్రత్యేకము

పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిజేమ్. (సెల్లూరుజిల్లా)
బ్రాంచి : 7, సీనుమొదలియారు, మద్రాసు.

మీ గ్లాసును పోషకనిచ్చు పెరుగుతో నింపుడు. పానీయముగంతయు త్రాగిన పిదప చాలాకాలమువరకుగూడా మీ నోటియందు దీని రుచి నిలచియుండును. ఈ పెరుగువలన చల్లదనమును సౌఖ్యమును పొంది, తపనబాధ నివారించుడు.

మూడు మిక్కిలి రుచిగల పానీయములు
అమద్ - రోజ్ - చందిర్